# టైమ్స్ ఆఫ్ వార్త

ఎడిటర్ : గూడూరు జనార్ధన్ రెడ్డి

తెలుగు దినపత్రిక

తెలంగాణ | శుక్రవారం, 31 - మే - 2024 | సంపుటి : 16 | సంచిక : 317 | పేజీలు 08 | వెల : 6/-


- ప్రభుత్వ నిబంధనలు హుష్ కాకి..
- వక్ఫ్ బోర్డు భూముల కబ్జాలపై ఉక్కుపాదం మోపుతా అంటున్న సీఎం రేవంత్ రెడ్డి
- సీఎం ఆదేశాలు పట్టవంటున్న హెచ్ఎండిఏ, భువనగిరి మున్సిపల్ అధికారులు
- నిషేధిత భూముల్లో అక్రమ నిర్మాణాలకు అడ్డగా మారిన భువనగిరి మున్సిపాలిటీ
- అనుమతులు 119లో .. నిర్మాణాలు 963 వక్ఫ్‌లో..
- కంచె చేను మేసినట్లు వ్యవహరిస్తున్న అధికారులు
- డాక్యుమెంట్లు, లింకు డాక్యుమెంట్లు, రెవెన్యూ రికార్డులు, సర్వే నెంబర్ల నక్షాల పరిశీలన అధికారులకు పట్టదు
- బహుళ అంతస్తుల భవనాల నిర్మాణాల కోసం తీసుకోవాల్సిన సాయిల్ సర్టిఫికెట్, ఇతర భద్రతాపరమైన అనుమతులు అవసరమే లేదు
- సమగ్ర విచారణ జరిపి చర్యలు చేపట్టాలంటున్న వార్డ్ కౌన్సిలర్ వెంకటేష్
- విచారణ జరిపి చర్యలు చేపట్టుతామన్న మున్సిపల్ కమిషనర్ రామంజన్ రెడ్డి

# పైసేమే పరమార్థం...






టైమ్స్ ఆఫ్ వార్త - యాదాద్రి

భాగ్యనగరానికి కూతవేటు దూరంలో ఉన్న అత్యంత ప్రాచీన భువనగిరి మున్సిపాలిటి పరిధిలో పుట్టగొడుగుల్లా ప్రభుత్వ స్థలాలు, వక్ఫ్ భూములు, దేవాదాయ ధర్మాదాయ శాఖ భూముల పరిరక్షణ బాధ్యత ప్రభుత్వ అధికారులదే అని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి కొండ సురేఖ ప్రకటించిన విషయం విధితమే.

కానీ భువనగిరి మున్సిపల్ పరిధిలోని పారిశ్రామిక వాడలలో, ప్రభుత్వ స్థలాలలో, మునిసిపల్ ప్రధాన రోడ్లకు ఇరువైపులా ఉన్న మున్సిపల్ స్థలాలు అన్యక్రాంమౌ తున్న, ఆక్రమణలకు గుర వుతున్న చట్టపర చర్యలు చేపట్టి తొలగించిన మున్సిపల్ అధికారులు కరువయ్యారని పట్టణ ప్రజలు ఆరోపిస్తున్నారు. ఈ ఆక్రమణపై పత్రికలు పలు వరస కథనాలను ప్రచురిస్తున్న బదిలీపై వెళ్లిన మున్సిపల్ కమిషనర్ నాగిరెడ్డి, టౌన్ ప్లాన్ అధికారులు గానీ స్పందించిన దాఖలాలు కనుచూపుమేరలో కనబడవు. అంతేగాక పట్టణ ప్రజల సౌకర్యార్థం కోట్లాది రూపాయలు వెచ్చించి నిర్మించిన ప్రధాన మున్సిపల్ 50 ఫీట్ల రోడ్డులో వెలిసిన అక్రమణాలను తొలగించేందుకు మున్సిపల్ అధికారులు చొరవ చూపకపోవడంతో ప్రస్తుతం 20 ఫీట్ల రోడ్డుగా మారడంతో పాదచారులు, ద్విచక్ర వాహన చోదకులకు ఎన్నో ఇబ్బందులకు గురవుతున్న విషయం తెలిసిందే.. ఈ నేపథ్యంలో చిన్న సంతోష్ ఇతరులు భువనగిరి మున్సిపాలిటీ పరిధిలోని సర్వేనెంబర్ 119,119ఏఏ (భాగయాత్) గ్రామం భువనగిరి మండలంలో డాక్యుమెంట్ నెంబర్ 12550/2018 లో కొనుగోలు చేసిన 2226.93 స్క్వేర్ యార్డుల భూమిని కొనుగోలు చేసి బహుళ అంతస్తుల అపార్ట్ మెంట్ నిర్మాణాల కోసం హెచ్ఎండిఏ మెట్రోపాలిటన్ ,కమిషనర్ (ప్లానింగ్ అధికారి) కి తేది 22/1/2020 లో దరఖాస్తు చేసుకున్నారు. తదనంతరం వారు వారి లేక నెంబర్ 033074/జి హెచ్ టి/ఆర్ 1/యు6/హెచ్ఎండిఏ/2201-2020 తేది 01/05/ 2023న టెన్‌టేటీవ్ టెక్నికల్ అప్రూవల్ ఇస్తూ భువనగిరి ఎగ్జిక్యూటివ్ అధికారి అనగా భువనగిరి మున్సిపల్ కమిషనర్ ను కలిసి బహుళ అంతస్తుల భవనాల నిర్మాణాల కోసం రిలీజింగ్ ప్రొసీడింగ్ పొందామని ఆదేశాలు జారీ చేస్తూ ఐదు పేజీలలో టర్మ్స్ అండ్ కండిషన్స్ రూపొందిఒచ్చిన ప్రతులను జాతపరిచి మున్సిపల్ కమిషనర్‌కు పంపారు. ఈ మేరకు అప్పటి మున్సిపల్ కమిషనర్ బి.నాగిరెడ్డి హెచ్ఎండిఏ వారు రూపొందించిన టర్మ్స్ అండ్ కండిషన్ల మేరకు సదరు దరఖాస్తుదారులు హెచ్ఎండిఏ అధికారులు టెక్నికల్ సాంక్షన్స్ ఇచ్చిన సర్వే నెంబర్లలో బహుళ అంతస్తుల నిర్మాణాలు సదరు అర్జీ చేపట్టుతున్నారా లేక ఇతర సర్వే నెంబర్లలో నిర్మాణాలు చేపట్టుతున్నారనే విషయాలను క్షుణ్ణంగా ప్రభుత్వం జారీ చేసిన మెమో నెంబర్.1933/11/97-1 ఎం ఏ తేది - 4-1997 ప్రకారం దరఖాస్తుదారుడి డాక్యుమెంట్లు, వాటి లింకు డాక్యుమెంట్లు, సర్వే నెంబర్లు కలిగిన ఉన్న సర్వే సెటిల్మెంట్ అధికారులు రూపొందించిన సర్వే నక్షాలను, అర్జీదారులు సూచించిన సర్వే నెంబర్లలో పాణిల ప్రకారం వారికి ఏమైనా భూమి ఉందా, ఉంటే ఏ సర్వే నెంబర్ లలో అర్జీదారులు భూమి ఉంది ఉన్న విషయాలను పరిశీలించేందుకు హెచ్ఎండిఏ టౌన్ ప్లానింగ్ సర్వే ప్రకారం అట్టి సర్వే నెంబర్లు ఏప్రాంతంలో ఎక్కడున్నాయో అన్న విషయాలను సంబంధిత అధికారుల నుండి తెప్పించుకోవాల్సింటుంది. అంతేగాక జీఓ ఎం ఎస్ నెంబర్.168 ఎం ఏ తేది. 7/04/2012, ప్రభుత్వ ఉత్తర్వులు నెంబర్ 248 మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ తేదీ 23/05/1996 ప్రకారం అర్జీదారుడు కొనుగోలు చేసిన భూములలోనే బహుళ అంతస్తులు నిర్మాణాలు చేపట్టుతున్నారా? చేపట్టితే ఆ భూమి యొక్క సాయిల్ టెస్ట్ సర్టిఫికెట్, స్ట్రక్చరల్ స్ట్రెన్తనింగ్ సర్టిఫికెట్ లను మున్సిపల్ అధికారుల కు సమర్పించారా? నిర్మించబడుతున్న

మిగతా 8లో..

## వాహనాల రిజిస్ట్రేషన్

# టీజీగా మార్పు..

- రాష్ట్ర గీతంగా జయ జయహే తెలంగాణ ఖరారు..
- రెండు వెర్షన్లలో రూపకల్పన
- ఒకటి 13.30 నిమిషాలు.. మరొకటి 2.30 నిమిషాల నిడివి
- తెలంగాణ తల్లి, లోగోపై ఏ నిర్ణయం తీసుకోలేదు
- రెండింటిపై అసెంబ్లీలో చర్చించాకే నిర్ణయం
- పార్టీలు, ప్రతినిధులతో భేటీలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి




టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

'జయ జయహే తెలంగాణ' గేయం ప్రభుత్వ తెలంగాణ రాష్ట్ర గీతంగా ఖరారైంది. ప్రముఖ గేయ రచయిత అందెశ్రీ రాసిన గీతాన్ని 13.30 నిమిషాల నిడివితో ఒకటి, 2.30 నిమిషాల నిడివితో మరొకటిని రెండు వెర్షన్లలో రూపొందించారు. ఈ రెండింటినీ రాష్ట్ర గీతంగానే పరిగణించనున్నారు. ఈ అంశాలపై చర్చించేందుకు సీఎం రేవంత్ రెడ్డి గురువారం సచివాలయంలో పార్టీలు, ప్రతినిధులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మంత్రులు, సంగీత దర్శకులు కీరవాణి, సీపీఐ ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రంతో పాటు ఎంపీలు, ఎమ్మెల్యేలు, తెలంగాణ బిల్లును ఆమోదించినప్పుడు సభలో క్రియాశీల పాత్ర పోషించిన పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు. తెలంగాణ గేయంలో చేపట్టిన మార్పులు తదితర అంశాలపై ఈ సందర్భంగా సీఎం వారికి వివరించారు. తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించి జూన్ 2 నాటికి పదేండ్లు పూర్తవుతున్న సందర్భంగా దశాబ్ది ముగింపు వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నామని పేర్కొన్నారు. అదే వేడుకల సందర్భంగా జయ జయహే తెలంగాణ గీతాన్ని జాతికి అంకితం చేస్తామని ప్రకటించారు. ఉద్యమ కాలంలో అందరినీ ఉర్రూతలూగించిన ఈ గీతాన్ని భవిష్యత్తులో తరతరాలు పాడుకునేలా, అందరి ఆమోదంతో రాష్ట్ర గీతంగా ఆమోదించినట్లు ముఖ్యమంత్రి తెలిపారు. అందెశ్రీ ఇరవై ఏండ్ల కిందట రాసిన ఈ గీతాన్ని యథాతథంగా ఆమోదించినట్లు వారికి వివరించారు. ఆస్కార్ అవార్డు గ్రహీత కీరవాణి

మిగతా 8లో..

## లోగోలో చార్మినార్‌ను తొలగించడమంటే

# హైదరాబాదీలను అవమానించడమే



### లోగోలో చార్మినార్‌ను తొలగించడమంటే హైదరాబాదీలను అవమానించడమే రాజముద్ర మార్పు నిర్ణయాన్ని ఖండిస్తున్నాం : కేటీఆర్

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

రాజముద్ర నుంచి చార్మినార్‌ను తొలగించడమంటే.. హైదరాబాదీలను అవమాన పర్చినట్టేనని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, ఎమ్మెల్యే కేటీఆర్ అన్నారు. తెలంగాణ ప్రభుత్వం రాజముద్ర మార్పు నిర్ణయంపై గురువారం హైదరాబాద్ చార్మినార్ వద్ద ఆయన నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కేటీఆర్ విలేకరులతో మాట్లాడుతూ.. తెలంగాణ వారసత్వ సంపద, సంస్కృతికి గుర్తులుగా ఉన్న చార్మినార్, కాకతీయ కళాతోరణాన్ని రాజముద్ర నుంచి తొలగించాలన్న ప్రభుత్వ నిర్ణయాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రాజకీయ కక్షతోనే మార్పు చేస్తున్నదన్నారు. దీని వల్ల రాష్ట్ర ప్రజలకు జరిగే ప్రయోజనం ఏంటని ప్రశ్నించారు. పైగా ప్రజల మనోభావాలు దెబ్బతింటాయన్నారు. అమరవీరుల స్థూపం, తెలంగాణ సాంస్కృతిక చిహ్నాలను రాజముద్రలో చేర్చితే తమకు అభ్యంతరం లేదని చెప్పారు. అయితే, అమరవీరుల స్థూపాన్ని రాజముద్రలో పెట్టినంత మాత్రాన కాంగ్రెస్ వల్ల అమరులైన వారి తల్లిదండ్రులు సంతోషపడరని అన్నారు. అధికారిక చిహ్నంలో మార్పు నిర్ణయాన్ని వెంటనే వెనక్కి తీసుకోవాలని, లేదంటే రాష్ట్ర వ్యాప్తంగా నిరసన చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు పద్మారావుగౌడ్, మాగంటి గోపీనాథ్, మాజీ మంత్రి రాజయ్య, బీఆర్ఎస్ చాంద్రాయణగుట్ట నియోజకవర్గ నాయకులు ఆకుల శ్రీనివాస్, రాఘవేంద్ర రాజు, చాంద్రాయణగుట్ట కంటెస్టెడ్ ఎమ్మెల్యే ముప్పిడి రామ్ రెడ్డి రాధాకృష్ణ తదితరులు పాల్గొన్నారు.





# కల్తీ విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు తప్పవు





**జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్**

టైమ్స్ అఫ్ వార్త మెదక్ జిల్లా ప్రతినిధి బైండ్ల లక్ష్మణ్

పచ్చిరొట్ట విత్తనాల పంపిణీ కార్యక్రమాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్, ఈరోజు కౌడిపల్లి మండలం నాగన్ పల్లి డిసిఎంఎస్ కేంద్రంలో పచ్చిరొట్ట విత్తనాల పంపిణీ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ కల్తీ విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ఖరీఫ్ సీజన్ సాగులో జిల్లాలో వరి 3,73,509 ఎకరాలలో పంటలు సాగు అవుతాయిని అధికారులు అంచనా వేశారని తెలిపారు. దీనిలో ముఖ్యంగా వరిపంట 327113. ప్రత్తి 40619 ఎకరాలు, మొక్కజోన్న 2820 ఎకరాలు, కంది 1125 ఎకరాలు, ఇతర పంటలు 1832 ఎకరాలు సాగుకు ప్రణాళికలు వేయడం జరిగిందని అన్నారు. ఈ మేరకు పక్కా ప్రణాళికతో సాగుకు సంబంధించి విత్తనాలు, ఎరువులు, అందుబాటులో ఉండేలా అన్ని చర్యలు తీసుకున్నామని వివరించారు. ప్రస్తుతం 32088 ప్యాకెట్ల పత్తి విత్తనాలు డీలర్ల దుకాణాలలో అందుబాటులో ఉన్నావని తెలిపారు. ప్రభుత్వ నిబంధనలు పాటించాలని స్పష్టం చేశారు. ప్రతి డీలర్ లైసెన్స్ రెన్యువల్ చేసుకోవాలని, తమ దుకాణంలోని స్టాక్ వివరాలు బోర్డు పై ప్రదర్శించాలని, వాటి వివరాలు ఆన్లైన్ లో ఎంట్రీ చేయాలని సూచించారు. గడువు ముగిసిన ఎరువులు, విత్తనాలు, పురుగు మందులు అమ్మవద్దని పేర్కొన్నారు. ప్రతి అమ్మకానికి సంబంధించి రసీదు రైతులకు అందజేయాలని కలెక్టర్ తెలిపారు. రైతులు కూడా తప్పనిసరిగా బిల్లు తీసుకోవాలని సూచించారు. నకిలీ విత్తనాలు ఎక్కడైనా విక్రయిస్తునట్టు సమాచారం ఉంటే సంబంధిత అధికారులకు తెలియజేయాలని కోరారు. పోలీసులు, వ్యవసాయ అధికారులు, దుకాణాల డీలర్లు కలిసి వీటిని అరికట్టాలని సూచించారు. నకిలీ విత్తనాలు, ఎరువులు, పురుగుమందులు విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పచ్చిరొట్ట విత్తనాలు నాటుటకు జూన్ రెండవవారం వరకు సమయం ఉన్నదని రైతులు గుర్తించాలన్నారు. పచ్చిరొట్ట పంటలు మెదక్ జిల్లాలో 6400 క్వింటాల్ అవసరం అవుతాయని ప్రణాళిక వేసుకోవడం జరిగిందని. దీనికి గాను ఇప్పటి వరకు 4516 క్వింటాళ్లు పచ్చి రొట్ట విత్తనాలు రైతులకు అందించడం జరిగింది. మిగిలిన 1884 క్వింటాళ్ల విత్తనం కూడా వారం రోజులలో రైతులకు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు కావున రైతులు ఎవరు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని అందరికీ సరిపడా విత్తనాలను అంద చేయుటకు చర్యలు చేపట్టామని తెలిపారు. రైతులు ఎవరు అధైర్య పడవద్దని పచ్చిరొట్ట పంటలు వేసుకోవడానికి ఇంకా సమయం మిగిలి ఉందని భూమిలో సరైన తేమ ఉన్నప్పుడు మాత్రమే విత్తుకోవాలని రైతులకు సూచించారు. పచ్చి రొట్ట విత్తనాలు తీసుకున్న రైతుల వివరాలు ఎప్పటికప్పుడు ఆన్లైన్ చేయాలని వ్యవసాయ శాఖ అధికారులను కలెక్టర్ గారు ఆదేశించడం జరిగింది. వచ్చే పచ్చిరొట్ట విత్తనాల పంపిణీలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా రైతులకు అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ సహాయ సంచాలకులు పుణ్యవతి , మండల వ్యవసాయ అధికారి స్వప్న, వ్యవసాయ విస్తీర్ణ అధికారులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య

**జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్**



టైమ్స్ ఆఫ్ వార్త - మెదక్ జిల్లా ప్రతినిధి బైండ్ల లక్ష్మణ్

సర్కారు బడుల్లో నాణ్యమైన విద్యను అందించేందుకు మరమ్మతులు చేపట్టినట్లు జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు. గురువారం కౌడిపల్లి మండలం తునికి జె డ్ పి ఏ చ్ హై స్కూల్ ను కలెక్టర్ రాహుల్ రాజ్ క్షేత్రస్థాయిలో అధికారులతో కలసి సుడిగాలి పర్యటన నిర్వహించి పాఠశాలల్లో జరుగుతున్నమరమ్మతు పనుల పురోగతిని స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శిధిలా వస్థలో ఉన్న ప్రభుత్వ బడులు ఆధునికతను సంతరించుకొని విద్యార్థులకు ఆహ్లాదకరంగా తయారు చేయడంతో పాటు నాణ్యమైన విద్యా బోధన చేసేందుకు అనుకూలంగా మారుతున్నాయని ఆయన పేర్కొన్నారు. పనులు చేపట్టిన గ్రామ సమాఖ్యలతో మాట్లాడుతూ ఆయా పాఠశాలల్లో చేపట్టిన పనులను జూన్ 5 వ తేదీ వరకు పూర్తిచేయాలని ఆదేశించారు. ముందస్తుగా 25 శాతం నిధులు మంజూరు చేశామని, చేపట్టిన పనులకు నిధులు సరిపోకుంటే ప్రతిపాదనలు పంపాలని, అదనపు నిధులు మంజూరు చేస్తామని అన్నారు. పాఠశాలలు పునఃప్రారంభానికి ముందు పూర్తి స్థాయిలో చేపట్టిన పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని వివో లను ఆదేశించారు. పంచాయతీ రాజ్ ఇంజినీరింగ్ అధికారులు పనుల్లో వేగం పెంచి నాణ్యత ప్రమాణాలు పాటించి త్వరితగతిన పనులు పూర్తి అయ్యేలా చొరవ చూపాలన్నారు. పనుల్లో ఆలసత్వం వహిస్తే సహించేది లేదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రభుత్వ చిహ్నాల మార్పు తుగ్లక్ చర్య

**తెలంగాణ ఉద్యమకారుడు ఉప్పు కృష్ణ**



టైమ్స్ ఆఫ్ వార్త - చౌటుప్పల్

తెలంగాణ రాష్ట్ర చిహ్నంలోని తెలంగాణ ఉద్యమ ఆనవాలు లేకుండా తెలంగాణ అస్తిత్వం మీద దెబ్బతీసే కుట్రలను కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్నట్లుగా కనిపిస్తుందని పనికిరాని ఆలోచనలతో తెలంగాణలో కొత్త సమస్యలు సృష్టించవద్దని తెలంగాణ రాష్ట్ర చిహ్నం లోగో లో ఏవైనా సర్దుబాట్లు ఉంటే ఉద్యమకారులతోటి చర్చించే నిర్ణయం తీసుకోవాలని ఉద్యమంతో సంబంధం లేని వాళ్లకు లోగోను మార్చి చిహ్నంని తొలగించే అధికారం లేదని తెలుపుతున్నాము 1969 తెలంగాణ ఉద్యమం 2009 తెలంగాణ మలిదశ ఉద్యమం ఎన్నో ప్రాణ త్యాగాలు ఎన్నో ఉద్యమాల పునాదుల మీద తెలంగాణ రాష్ట్రం ఏర్పాట్లు ఆవిర్భావం జరిగిందని వాటన్నింటిని తొలగించే విధంగా లోగో చిహ్నం ఏర్పాటు కావడం బాధాకరమని కాంగ్రెస్ ప్రభుత్వం లోగో చిహ్నం ఏర్పాటు మీద ఉద్యమకారులను సంప్రదించాల్సిందేనని తెలంగాణ పాటతో పంచాయతీ పెట్టి లోగో చిహ్నం సమస్యలను ముందుకు తెచ్చి ప్రజా సమస్యలను గాలికి వదిలి తప్పించుకునే విధంగా కాంగ్రెస్ ప్రభుత్వ వ్యవహారం కనిపిస్తుందని స్పష్టం అవుతుంది సమైక్యాంధ్ర లోనే తెలంగాణ కోసం ఉద్యమం చేసిన వాళ్లని కేసులు జైలు అని కూడా లెక్కచేయకుండా అన్ని వదులుకునే తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో పాల్గొన్నామని తెలంగాణ ప్రాంతానికి నష్టం చేసి ఏ కార్యక్రమం చేపట్టిన ఉద్యమం తప్పదని రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరిస్తున్నాము.

## బెస్ట్ స్కూల్ ఆఫ్ ద ఇయర్ అవార్డ్...

టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్





బోధన్ పట్టణంలోని ఆచన్‌పల్లిలో గల ఇందూర్ హైస్కూల్ కు ఇంటర్నేషనల్ బ్రిలియన్స్ అవార్డు -2024 బెస్ట్ స్కూల్ ఆఫ్ ద ఇయర్ అవార్డ్ దక్కింది. గత 15 సంవత్సరాలుగా బెస్ట్ ఎవలబుల్ స్కూల్‌గా ప్రభుత్వంతో కలిసి పనిచేయడం, ఎన్.సీ.సీ, స్కౌట్, అటల్ టింకరింగ్ ల్యాబ్ కలిగి ఉండటమే కాక ఎన్.సీ.సీ విభాగంలో నేషనల్ పరేడ్ కు రెండు పర్యాయాలు ఎన్నికవ్వడం, సైన్స్ ఫేర్ లో జాతీయ స్థాయి బహుమతులను గెలవడం, పాఠశాల నిర్వహణలో మేనేజ్‌మెంట్, ఉపాధ్యాయుల అంకితభావం, పాఠశాల క్రీడా మైదానం, వినూత్న పద్ధతులలో విద్యార్థులకు బోధన అంశాలను పరిగణలోకి తీసుకొని న్యూఢిల్లీకి చెందిన హై ప్లెడ్జి మీడియా గ్రూప్ వారు 2024 ఏప్రిల్ 20న ఇందూర్ హై స్కూల్ ను ఇబీఏ (ఇంటర్నేషనల్ బ్రిలియన్స్ అవార్డు-2024)కు ఎంపిక చేసినట్లు స్కూల్ కరెస్పాండంట్ కొడాలి కిషోర్ హర్షం వ్యక్తం చేస్తూ తెలిపారు. ఈ అవార్డును పోస్ట్ ద్వారా సోమవారం అందుకోవడం జరిగిందన్నారు. తమ పాఠశాలకు జాతీయస్థాయి అవార్డు రావడం ఎంతో సంతోషంగా ఉందని, దీనికి సహకరించిన విద్యార్థుల తల్లి,తండ్రులకు, ఉపాధ్యాయ బృందానికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

## విత్తనాల కొరతను నివారించండి

**బి ఆర్ ఎస్ పార్టీ యువజన విభాగం రాష్ట్ర నాయకుడు ఉప్పు కృష్ణ**



టైమ్స్ ఆఫ్ వార్త - చౌటుప్పల్

విత్తనాల కొరతను నివారించండి రైతులకు అన్ని రకాల విత్తనాలు తక్షణమే అందుబాటులోకి తేవాలని చాలాచోట్ల విత్తనాల కొరత ఉందని కనీసం జన్మ విత్తనాలు కూడా రైతులకు దొరకడం రైతులు విత్తనాల కోసం రోజుల తరబడి పడిదాపులు కాస్తున్నారని రైతులు తమ చెప్పులను సీరియల్ గా పెడుతున్నారంటే సమస్య ఎంత తీవ్రంగా ఉందో అర్థం చేసుకోవచ్చు అని ఎండ కూడా చాలా తీవ్రంగా ఉన్న దృష్ట్యా విత్తనాల కొరత లేకుండా తక్షణమే వ్యవసాయ శాఖ అధికారులు సమన్వయంతోటి సమస్యను పరిష్కరించాలని ప్రైవేట్ షాపులతో వ్యవసాయ కుమ్మక్కై కృత్రిమ కొరత సృష్టిస్తున్నారని తక్షణమే అన్ని రకాల విత్తనాలు అందు బాటులోకి తేవాలని రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను డబ్బులు పెట్టి కొనుక్కునే విత్తనాల దగ్గర కూడా రైతులు తుపాకులు ఎక్కిపెట్టి లాఠీలు జులిపిస్తున్నారని లాఠీ చార్జీలు చేస్తున్నారని అరెస్టులు చేస్తున్నారని తీవ్రంగా ఖండిస్తున్నామని రైతులకు అన్ని రకాల విత్తనాలు అందు బాటులో ఉంచి సమస్యను పరిష్కరించేందుకు వ్యవసాయ శాఖ అధికారులు చూపాలని విజ్ఞప్తి చేస్తున్నాము

## సర్వేలు గ్రామంలో విచ్చలవిడిగా నడుస్తున్న బెల్ట్ షాపులు



టైమ్స్ ఆఫ్ వార్త - సంస్థాన్ నారాయణపురం

సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలోని సర్వేలు గ్రామంలో అంతు లేకుండా విచ్చలవిడిగా బెల్ట్ షాపులు, ఎలాంటి టైమ్ లేకుండా రాత్రి పగలు అని తేడా లేకుండా ఉదయం 5 గంటల నుంచి విచ్చలవిడిగా అమ్ముతున్నారు. కొందరు యువతకు, వృద్ధులు మద్యానికి బానిసలు అవుతున్నారు మన స్థానిక ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి అసలు బెల్ట్ షాపులు ఉండొద్దని చెప్పిన సర్వేల్ గ్రామంలో అది ఆగడం లేదు. నారాయణపురం బిజెపి మండల కార్యదర్శి భూస శ్రీనివాస్ గుప్తా పేర్కొన్నారు.

# గ్రూప్-1 ప్రిలిమినరీ పరీక్షకు అన్ని ఏర్పాట్లు చేయాలి





**పరీక్షకు ముందుగానే అభ్యర్థులు కేంద్రానికి చేరుకోవాలి**

**ఎలక్ట్రానిక్ పరికరాలకు పరీక్ష కేంద్రాలలో కి అనుమతి లేదు**

**జిల్లా స్థాయిలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు**

**కలెక్టర్ రాహుల్ రాజ్**

టైమ్స్ ఆఫ్ వార్త మెదక్ జిల్లా ప్రతినిధి బైండ్ల లక్ష్మణ్

వచ్చే నెల 9 వ తేదీన గ్రూప్-1 ప్రిలిమినరీ పరీక్షకు అన్ని ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ రాహుల్ రాజ్ ఆదేశించారు. వచ్చే నెల 9 వ తేదీన గ్రూప్-1 ప్రిలిమినరీ పరీక్ష నిర్వహణపై జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయం లోని మినీ మీటింగ్ హల్ లో కలెక్టర్ రాహుల్ రాజ్, అదనపు కలెక్టర్ రెవిన్యూ వెంకటేశ్వర్లు, ఏఎస్పీ మహేందర్ వివిధ శాఖల అధికారులతో కలిసి గురువారం సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఉదయం 10.30 గంటల నుండి మధ్యాన్నం 1.00 గంట వరకు కొనసాగే గ్రూప్-1 ప్రిలిమ్స్ పరీక్షకు జిల్లాలో 3912 మంది అభ్యర్థులు హాజరు కానున్నారని తెలిపారు. అభ్యర్థుల సంఖ్యకు అనుగుణంగా జిల్లాలో 10 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశామని కలెక్టర్ వివరించారు. ప్రిలిమ్స్ పరీక్షకు సంబంధించి ఏవైనా సమస్యలు ఉంటే, జిల్లా స్థాయిలో ప్రత్యేకంగా నెలకొల్పిన కంట్రోల్ రూమ్ 9908696575నెంబర్ కు ఫోన్ చేయవచ్చని సూచించారు.. ముందుగానే చేరుకోవాలి పరీక్ష కేంద్రాలలో టేబుల్ డెస్క్ లను ఏర్పాటు చేయాలని సూచించారు. కేంద్రాలలో సిసి కెమరాలను ఏర్పాటు చేయాలని, ప్రశ్నపత్రాలను పంపిణి మొత్తం సిసి కెమరాల ద్వారా కెమరాలు ఏర్పాటు చేయాలని సూచించారు. పరీక్షలకు వచ్చే దివ్యంగులకు ఇబ్బందులు తలెత్తకుండా ఏర్పాటు చేయాలని అన్నారు. పరీక్ష కేంద్రానికి అభ్యర్థులు ముందుగానే చేరుకోవాలని, అలస్యం అయిన వారిని పరీక్షకు అనుమతించడం జరగదని స్పష్టం చేశారు. అదేవిధంగా ప్రతి పరీక్షా కేంద్రంవద్ద మంచినీరు, టాయిలెట్లు సక్రమంగా ఉండేలా చూడాలని, ఎటువంటి ఇబ్బందులు, సమస్యలు తలెత్తకుండా ముందుగానే సరిచూసుకోవాలని పేర్కొన్నారు. పరీక్ష కేంద్రాలకు ఎలక్ట్రానిక్ పరికరాలను పరీక్షను వ్రాసే వారితొ పాటు ఇన్ విజిలేటర్లకు సైతం అనుమతిలేదని తెలిపారు. ఒక్క చీఫ్ సూపరిండింట్ వద్ద తప్ప ఎవ్వరి మొబైల్ ఫోన్ లకు అనుమతి లేదని స్పష్టం చేశారు. పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు చేస్తూ, పరిసర ప్రాంతాల్లోని జిరాక్స్ సెంటర్ లను మూసి ఉంచేలా చర్యలు చేపట్టాలని అన్నారు. ఆర్టీసీ అధికారులు విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా బస్సులు నడిపించాలని, ఎలక్ట్రిసిటీ అధికారులు విద్యుత్ సరఫరా లో ఎలాంటి లోపం లేకుండా ఏర్పాటు చేసుకోవాలని ఆదేశించారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పరీక్షకు ఏర్పాటు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. సమావేశంలో డిఆర్ఓ మెదక్ పద్మశ్రీ, ఆర్డీవో రమాదేవి జిల్లా విద్యాశాఖ అధికారి రాధాకృష్ణ ,డి ఆర్ డి ఓ పి డి శ్రీనివాసరావు, కే హుస్సేన్ ప్రిన్సిపల్ మెదక్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు

## ప్రజల సంక్షేమమే ధ్యేయంగా సమస్యల పరిష్కారానికి కృషి : కొప్పుల



టైమ్స్ ఆఫ్ వార్త - ఎల్బీనగర్ ప్రతినిధి:

మార్నింగ్ వాక్ కార్యక్రమంలో భాగంగా మన్సూరాబాద్ డివిజన్ కాస్మోపాలిటన్ కాలనీ సంక్షేమ సభ్యులతో కలిసి జిహెచ్ఎంసి డిప్యూటీ ఫ్లోర్ లీడర్, కార్పొరేటర్ కొప్పుల నర్సింహ్మా రెడ్డి పాదయాత్ర ద్వారా కాలనీలో పర్యటించి స్థానికంగా ఉన్నటువంటి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ అయ్యప్ప గుడి వద్ద తరచుగా పొంగుతున్న డ్రైయినేజీ వ్యవస్థ మరమత్తులను కాలనీ వాసులతో పరిశీలించి రానున్న వర్షాకాలం దృష్టిలో ఉంచుకొని ఎక్కడైతే మ్యాన్ హెూల్ కవర్స్ డ్యామేజ్ అయిన వాటిని వెంటనే మరమత్తుల పనులు చేయిస్తామని అన్నారు. ఇంటికి సంబంధించిన చెత్తను కవర్లలో మూటగట్టి ఖాళీ ప్లాటులల్లో, ఎక్కడపడితే అక్కడ వేసి వెళ్తున్నారని అట్టి వ్యక్తులపై నిగా పెట్టి జరిమానాలు విధించి కఠినంగా వ్యవహరిస్తామని, కాస్మోపాలిటన్ కాలనీలో పేరుకుపోయిన డిస్మెంటల్ వ్యర్థాలను, చెట్ల కొమ్మలను తొలగించే విధంగా చర్యలు తీసుకుంటానన్నారు. ఈ వర్షాకాలంలో భూగర్భ జలాలు పెంచే విధంగా ప్రజలు ఇంకుడు గుంతలను ఏర్పాటు చేసుకోవాలని సూచించిన అనంతరం కాస్మోపాలిటన్ కాలనీ వాసులు తన దృష్టికి తీసుకొచ్చిన సమస్యలను పరిష్కరిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షుడు రుద్ర లక్ష్మీనరసింహ్మా, యుగంధర్ రెడ్డి, వనం భాస్కర్, గంజి సత్తయ్య, శ్రీనివాసరావు, జైహింద్ రెడ్డి, నగేష్ భూపాల్, విజయసింహ్మా రెడ్డి పాల్గొన్నారు.

## రైతులకు ఎరువులు, కొరతలేకుండా అందుబాటులో ఉంచాలి

టైమ్స్ ఆఫ్ వార్త - మాక్లూర్



మాక్లూర్ మండలనులోని అన్ని ఎరువుల షాపులలో రైతులకు అన్నిరకాల మందులు,కొరత లేకుండా అందుబాటులో ఉంచాలని,మాక్లూర్ మండల వ్యవసాయ అధికారి పద్మ మందుల దుకాణం దారులకు సూచించారు. ఈ సందర్భముగా మాక్లూర్ మండల గంగరమంద రాజ రాజేశ్వర ఎరువుల దుకాణం,మాక్లూర్ ఆగ్రో రైతుసేవ కేంద్రం, వీరబాద్ర అగ్రిమార్ట్, మన గ్రోమోర్‌లలో,విత్తనాలను,యూరియా నిల్వలను చూశారు. అలాగె నేడు, లేదా రేపడి వరకు మాక్లూర్, కల్లడి, సొసైటీలకు జీలుగా విత్తనాలు అందుబాటులో యుంటాయని రైతులు జీలుగ విత్తనాలను కొనుకోలు చేసుకోవాలని అన్నారు.

# కొనుగోలు చేసిన ధాన్యానికి మద్దతు ధర

## రైతుల బ్యాంకు అకౌంట్లో జమ చేసే విధంగా చర్యలు

### జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

టైమ్స్ ఆఫ్ వార్త - మెదక్ జిల్లా ప్రతినిధి బైండ్ల లక్ష్మణ్



గత సంవత్సరం కంటే ఈ సంవత్సరం 70,000 మెట్రిక్ టన్నుల ధాన్యం అదనంగా కొనుగోలు చేయడం జరిగింది.ఇప్పటివరకు 2,లక్షల 60,వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు ౖతులు ఎవరు అధైర్యపడవద్దు జిల్లా పాలనయంత్రాంగం అండగా ఉంది కొనుగోలు పూర్తి చేసుకున్న 300 సెంటర్స్ మూసివేత వాతావరణ అనుకూల ప్రభావంతో దాన్యం కొనుగోలు ముగింపు దశలో ఉన్నది.నాణ్యత గల ధాన్యాన్ని మిల్లులకు ఎగుమతి చేసి రైతులకు లబ్ధి చేకూర్చే విధంగా చర్యలు ఇంకా సుమారు పదివేల మెట్రిక్ టన్నులు కొనుగోలు చేయాల్సి ఉంది కలెక్టర్ క్షేత్రస్థాయిలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించిన జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ గురువారం కౌడిపల్లి మండలం వెల్మ కన్య గ్రామంలో నీ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులతో కలిసి పరిశీలించారు ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వాతావరణ సమతుల్యతతో కొనుగోలు ప్రక్రియ ప్రశాంతంగా నడుస్తూ ముగింపు దశకు వచ్చిందని సంతోషింతు తగ్గ విషయమని రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారని చెప్పారు.కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెంటనే ఎగుమతి చేయించి సకాలంలో రైతుల ఖాతాలో డబ్బులు జమ చేసే విధంగా పగడ్బందీగా చర్యలు తీసుకుంటున్నామన్నారు. జిల్లాలో ఇప్పటివరకు 02 లక్షల 60 వేల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేసినట్లు 300 సెంటర్స్ మూసి వేయడం జరిగిందని, ఇంకా 100 సెంటర్లో కొనుగోలు ప్రక్రియ నడుస్తుందని రాబోవు నాలుగు రోజుల్లో కొనుగోలు పూర్తిచేసుకుని ఆ కేంద్రాలు కూడా ముగింపు దశకు చేరుకుంటాయని వివరించారు ఇంకా మిగిలి ఉన్న 10 వేల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని వేగవంతంగా పూర్తి చేసే విధంగా పగడ్బందీగా చర్యలు తీసు కున్నామన్నారు మంచి నాణ్యత గల బియ్యాన్ని వేరే జిల్లాలకు పంపిస్తున్నామని కలెక్టర్ వివ రించారు ఈ కార్యక్రమంలో సంబంధిత కొనుగోలు కేంద్రాల నిర్వహకులు పాల్గొన్నారు.

# బడుల పునః ప్రారంభానికి ముందే పనులన్నీ పూర్తి కావాలి

### కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు

### ఆయా పాఠశాలల్లో కొనసాగుతున్న పనుల తనిఖీ

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ కలెక్టరేట్



నూతన విద్యా సంవత్సరం ప్రారంభం అయ్యే నాటికే ప్రభుత్వ బడులలో మౌలిక సదుపాయాల కల్పన పనులన్నీ పూర్తి చేయించాలని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు అధికారులను ఆదేశించారు. అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ఆధ్వర్యంలో ఆయా ప్రభుత్వ పాఠశాలల్లో కొనసాగుతున్న పనులను కలెక్టర్ గురువారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. డిచ్పల్లి మండలం అమృతాపూర్ క్యాంప్ లోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలతో పాటు, జక్రాన్పల్లి మండలం అర్గుల్, లక్ష్మాపూర్ గ్రామాల్లోని ప్రైమరీ స్కూళ్లను, మునిపల్లిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను కలెక్టర్ సందర్శించి పనులను నిశితంగా పరిశీలన జరిపారు. కిచెన్ షెడ్లు, టాయిలెట్స్, ఫ్లోరింగ్, తరగతి గదులు, పైకప్పు, డిజిటల్ క్లాస్ రూమ్ లు, నీటి సంపు, వాటర్ ట్యాంక్ తదితర వాటిని పరిశీలించారు. మంజూరైన వాటిలో ఇప్పటివరకు ఎన్ని పనులను పూర్తి చేశారు, ఎన్ని నిధులు వెచ్చించారు, ఇంకా ఎన్ని పనులు పూర్తి కావాల్సి ఉంది తదితర వివరాలు అధికారులను అడిగి తెలుసుకున్నారు. వివిధ దశలలో కొనసాగుతున్న పనులను యుద్ధ ప్రాతిపదికన చేపట్టి వీలైనంత త్వరగా పూర్తి చేయించాలని ఆదేశించారు. ఎట్టి పరిస్థితుల్లోనూ మరో వారం, పది రోజులలోపు ఏ ఒక్క పని పెండింగ్ లేకుండా పూర్తి చేయించాలని అన్నారు. పాఠశాలల ఆవరణలో మురుగు జలాలు, వర్షపు నీరు నిలువ ఉండకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. నాణ్యతతో పనులు జరిగేలా పకడ్బందీ పర్యవేక్షణ జరపాలని, ఎక్కడ కూడా రాజీ పడవద్దని ఇంజనీరింగ్ అధికారులకు సూచించారు. విద్యార్థుల ప్రయోజనాలతో ముడిపడిన పనులు అయినందున నాణ్యతా ప్రమాణాలు పాటించాలని హితవు పలికారు. పెచ్చులు ఊడిన పైకప్పుకు కెమికల్ ట్రీట్మెంట్ చేసిన మీదట పూర్తి స్థాయిలో మరమ్మతులు జరిపించాలని, లీకేజీలు ఏర్పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. ప్రతి బడిలో విద్యార్థిని, విద్యార్థులకు రక్షిత మంచి నీరు అందుబాటులో ఉండేలా చూడాలన్నారు. బడుల పునః ప్రంరభానికి ముందే జిల్లా వ్యాప్తంగా గల అన్ని ప్రభుత్వ పాఠశాలలను గ్రామ పంచాయతీ కార్మికుల సహాయంతో శుభ్రం చేయించాలని అధికారులకు సూచించారు. కలెక్టర్ వెంట ఆర్మూర్ ఆర్డీఓ రాజాగౌడ్, డీఈఓ దుర్గాప్రసాద్, మండల ప్రత్యేక అధికారి యోహాన్, పంచాయతీరాజ్ ఈ.ఈ శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# నిబంధనలను అతిక్రమించి అడ్మిషన్స్ చేస్తున్న ప్రైవేటు-కార్పొరేట్ సంస్థలపై చర్యలు తీసుకోవాలి



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

ప్రభుత్వ నిబంధనలను అతిక్రమించి అడ్మిషన్స్ చేస్తున్న ప్రైవేటు కార్పొరేటు పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని భారత విద్యార్థి ఫెడరేషన్ డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు పోషమైన మహేష్ మాట్లాడుతూ జీవో నంబర్ 42/2010 ప్రకారం ప్రైవేటు కార్పొరేటు పాఠశాలలో క్యాప్టేషన్ ఫీజులు గాని, డొనేషన్ల పేరుతో గాని,డబ్బులు వసూలు చేయరాదని నిబంధనలు ఉన్నప్పటికీ నిజామాబాద్ నగరంలో అనేక ప్రైవేటు కార్పొరేటు పాఠశాలలు అడ్మిషన్ ఫీజు అని,రిజిస్ట్రేషన్ ఫీజు పేర్లు మార్చి విద్యార్థుల తల్లిదండ్రుల నుంచి డబ్బులు వసూలు చేస్తున్నారని ఆరోపించారు. ఆయనప్పటికీ విద్యాశాఖ అధికారులు మాత్రం పట్టించుకోకపోవడం బాధాకరమని అన్నారు. అదే విధంగా నిజామాబాద్ నగర కేంద్రంలో ఉన్న పలు స్కూళ్లలో రెండో తరగతి విద్యార్థినికి 2500 వరకు రిజిస్ట్రేషన్ ఫీ తో అని డబ్బులు వసూలు చేస్తున్నారు.అలాగే నూతన విద్యా సంవత్సరం ప్రారంభమవుతున్న తరుణంలో ధనార్జనే ధ్యేయంగా పుట్టగొడుగుల పుట్టుకొచ్చిన అనేక ప్రైవేటు పాఠశాలలు ప్రభుత్వ అనుమతులు లేకుండా అడ్మిషన్ చేసుకోవడం,అడ్మిషన్స్ చేసుకోవడం కోసం సోషల్ మీడియాలో,ఇతర మాధ్యమాలలో ప్రచారం చేస్తున్న విద్యాశాఖ అధికారులు పట్టించుకోకపోవడం దేనికి సంకేతం అని అన్నారు. మరికొన్ని ప్రైవేటు పాఠశాలలో హైదరాబాదు కేంద్రంగా ఉండే పాఠశాలల యాజమాన్యాలు తమ తమ పాఠశాల పేరుతో ఉన్న ఇతర పాఠశాలలో విద్యార్థుల తల్లిదండ్రులను మోసపూరిత మాటలతో నమ్మించి అడ్మిషన్లు చేస్తూ, అధిక ఫీజులు వసూలు చేస్తూ విద్యార్థుల తల్లిదండ్రుల నుంచి డబ్బులు వసూలు చేసుకునే పని పెట్టుకున్నాయని అన్నారు.ఇప్పటికైనా జిల్లా విద్యాశాఖ అధికారులు స్పందించి ప్రభుత్వ నిబంధనలు అతిక్రమిస్తున్న ప్రైవేటు కార్పొరేటు పాఠశాలలో తనిఖీలు నిర్వహించి కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నిజామాబాద్ నగర అధ్యక్షుడు గణేష్,నగర కమిటీ సభ్యులు వేణు,మారుతి పాల్గొన్నారు.

# ట్రాక్టర్ ఢీకొని వ్యక్తి మృతి...

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి



మట్టిలోడ్ తో వెళుతున్న ట్రాక్టర్ ఢీకొని ఓవ్యక్తి మృతిచెందిన ఘటన ఎడపల్లి మండలంలోని ఠాణాకలాన్ గ్రామ శివారులో గురువారం చోటుచేసుకుంది.ఎడపల్లి ఎస్సైవంశీ కృష్ణ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం..ఠాణాకలాన్ గ్రామ శివారులోగల రాంపూర్ చెరువులోని మట్టిని తీసుకొని టీఎస్ 16ఈపి 4202 నెంబర్ గల ట్రాక్టర్ మెయిన్ రోడ్డు వైపు వస్తుండగా తాండూర్ లోని తన అత్తగారి ఇంటి నుండి మహ్మద్ అన్సార్(35) అనే వ్యక్తి టీఎస్ 11ఈకే 2174 నెంబరుగల ద్విచక్ర వాహనంపై కుర్నాపల్లి మీదుగా నిజామాబాద్ వైపు వెళుతుండగా ఠాణాకలాన్ శివారులోకి రాగానే మట్టి ట్రాక్టర్ ను డీకొన్నట్లు తెలిపారు.దీంతో బైక్ పై ఉన్న మహ్మద్ అన్సార్ బైక్ పై నుండి పడి తీవ్ర రక్తస్రావమై అక్కడికక్కడే మృతి చెందాడని తెలిపారు.మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం బోధన్ జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి మృతుడి భార్య యాసిన్ బేగం ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

# డెలివరీ చార్జర్ ఇవ్వని యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలి

### ఏఐటియుసి ఆధ్వర్యంలో కలెక్టరేట్ ముందు ధర్నా



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

ఆయిల్ కంపెనీ నిబంధనల ప్రకారం గ్యాస్ సిలిండర్ డెలివరీ చార్జీలు ఇవ్వని యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని ఏఐటియుసి డిమాండ్ చేసింది. నిజాంబాద్ లోని వివిధ గ్యాస్ ఏజెన్సీల్లో ఇంటికి సిలిండర్లను డెలివరీ చేసే కార్మికుల సమస్యల కోసం చేస్తున్న నాలుగో రోజు సమ్మెలో భాగంగా జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించిన అనంతరం జిల్లా అదనపు కలెక్టర్ కు, డీఎస్ఓ కు వినతి పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి వై. ఓమయ్య మాట్లాడుతూ జిల్లాలో గ్యాస్ ఏజెన్సీలో పనిచేస్తున్న డెలివరీ కార్మికులకు ఆయిల్ కంపెనీలు ఇచ్చిన గైడ్లెన్స్ ప్రకారం సిలిండర్ డెలివరీ ఛార్జ్ చెల్లించకుండా యాజమాన్యం ప్రజల నుంచి డబ్బులు వసూలు చేయమని పురమాయిస్తూ బలవంతంగా వసూలు చేయిస్తున్నారని ఇది రూపుమాపాలన్నారు. ఆయిల్ కంపెనీలు ఒక సిలిండర్ డెలివరీ చేస్తే 33 రూపాయల 43 పైసలు డెలివరీ చార్జి చెల్లించాలని ఉన్న యాజమాన్యం చెల్లించకుండా కార్మికుల శ్రమను దోచుకుంటున్నారని, కార్మికులు డెలివరీ చేసే వాహనాలను వారే సమకూర్చుకోవాలన్నారు. అదే విధంగా ఈఎస్ఐ, పిఎఫ్, ఇన్సూరెన్స్ సౌకర్యాలు కల్పించకుండా కార్మికులతో చెలగాటమాడుతున్నారని, ఎవరైనా ప్రశ్నిస్తే వారిని విగ్రహం నుంచి తొలగిస్తున్నారని, ఈ విషయమై యజమానులకు కార్మిక శాఖ అధికారులకు గత ఫిబ్రవరి నుంచి వినతి పత్రాలు ఇచ్చినా స్పందించని పరిస్థితుల్లో నాలుగు రోజులుగా సమ్మెకు పోనుకోవడం జరిగిందని జిల్లా కలెక్టర్, అడిషనల్ కలెక్టర్, డిఎస్ఓ చొరవ తీసుకొని ఆయిల్ కంపెనీ గైడ్లైన్లను అమలు చేస్తూనే కార్మికులకు న్యాయం చేయాలని కోరుతున్నామన్నారు. స్పందించిన అదనపు కలెక్టర్ కార్మిక శాఖ అధికారుల ద్వారా సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి పిన్నెల హనుమాన్లు, కుకింగ్ గ్యాస్ ఏజెన్సీస్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షుడు సాయన్న, నాయకులు రవికుమార్, బబ్లు రాజు, నయీమ్, గంగాధర్, వివిధ ఏజెన్సీల కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# ట్రైబల్ వెల్ఫేర్ జూనియర్ కాలేజి లో చేరికలు



టైమ్స్ ఆఫ్ వార్త - సంస్థాన్ నారాయణపురం

సంస్థాన్ నారాయణపురం నందు 2024 - 2025 విద్యా సంవత్సరానికి గాను గ్రూపులలో చేరగోరు ఆసక్తిగల ఎస్టి విద్యార్థులు మిగిలిన సీట్లు తేదీ 01-06-2024 రోజున తగిన ఒరిజినల్ సర్టిఫికెట్స్ తో సంస్థాన్ నారాయణపురం గల ఎస్టి ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ జూనియర్ కాలేజ్ నందు ఉదయం 10 గంటలకు హాజరు కాగలరని ప్రిన్సిపల్ ఎ, వెంకట నారాయన ఒక ప్రకటనలో తెలిపారు.

# ద్విచక్ర వాహనాల సైలెన్సర్లు మార్పు చేస్తే క్రిమినల్ చర్యలు తప్పవు

### నిజామాబాద్ ట్రాఫిక్ ఏసిపి టీ. నారాయణ



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ క్రైమ్

ద్విచక్ర వాహనాదారులు కంపెనీతో వచ్చిన సైలెన్సర్లను ఎలాంటి మార్పు చేసిన వాహనాదారుడితో పాటు మార్పు చేసిన మెకానిక్ పై క్రిమినల్ చర్యలు తీసుకోబడుతాయని నిజామాబాద్ ట్రాఫిక్ ఎ.సి.పి టి. నారాయణ హెచ్చరించారు. నిజామాబాద్ పోలీస్ కమీషనర్ కల్మేశ్వర్ సింగెనవార్ ఆదేశాను సారం నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని ఎన్.టి.ఆర్ చౌరస్తా వద్ద ట్రాఫిక్ పోలీసుల ఆధ్వర్యంలో ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ద్విచక్ర వాహనాల కంపెనీ సైలెన్సర్ కు బదులుగా ద్విచక్ర వాహనాదారుల సైలెన్సర్ల ఎక్స్ట్రా సౌండ్ చేసే వాటిని బిగించి నడుపుతున్న వాహనాలపై ట్రాఫిక్ పోలీసులు ఉక్కుపాదం మోపారు. ఇందులో భాగంగా గత కొద్ది రోజులుగా నిజామాబాద్ నగరంలో ప్రత్యేక తనిఖీలు నిర్వహించగా అధిక శబ్దం వచ్చే సైలెన్సర్లు బిగించుకున్న ద్విచక్రవాహనాలను గుర్తించి వాటి నుంచి మార్పుచేసిన సైలెన్సర్లను ట్రాఫిక్ పోలీసులు తొలగించారు. ట్రాఫిక్ పోలీసులు తొలగించిన సైలెన్సర్లను మరోమారు వినియోగించకుండా రోడ్ రోలర్ సాహయంతో 122 కు పైగా సైలెన్సర్లను ట్రాఫిక్ పోలీసులు ధ్వంసం చేసారు. అనంతరం ట్రాఫిక్ ఎ.సి.పి మాట్లాడుతూ నిబంధనలకు విరుద్దంగా ద్విచక్రవాహనాల సైలెన్సర్లను మార్పు చేయడం చట్టరిత్యా నేరమని, ధ్వని కాలుష్యం, వాయు కాలుష్యం నియంత్రణతో పాటు ప్రజా ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని అధికంగా శబ్దం చేసే ద్విచక్రవాహనాలపై ప్రత్యేక దృష్టి సారించి తనిఖీలు చేపట్టడం జరిగింది. ముఖ్యంగా ద్విచక్ర వాహనాదారులకు కంపెనీతో వచ్చిన సైలెన్సర్లను మాత్రమే వినియోగించాలని వాన దారులు సూచించారు. ఎవరైన వాహనాదారుడు సైలెన్సర్స్ మార్పు చేసే వారిపై పోలీసులు క్రిమినల్ చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. తదుపరి జిల్లా రవాణా శాఖ అధికారి జె. ఉమా మహేశ్వర రావు మాట్లాడుతూ సైలెన్స ర్లను మార్పు చేసి అధిక శబ్దంతో వాహనాలు నడపడం వలన హస్పటల్స్ లో ఉన్న వ్యక్తులకు హాని జరుగుతుందని, కావున ప్రజల ఆరోగ్యాలను దృష్టిలో ఉంచుకొని ఈ కార్యాక్రమం నిర్వహిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో నిజామాబాద్ ఎ.ఎస్.పి శేషాద్రిని రెడ్డి, ఐ.పి.యస్, ట్రెయినీ ఐ.పి.యస్ బి. చైతన్య రెడ్డి, ట్రాఫిక్ సి.ఐ వి. వెంకట్ నారాయణ, ట్రాఫిక్ సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రభుత్వ చిహ్నాల మార్పును ఖండించిన

### రాజు నాయక్ బిఆర్ఎస్ పార్టీ

### యువజన విభాగం అధ్యక్షులు వ్యాచ్యతండా

టైమ్స్ ఆఫ్ వార్త - సంస్థాన్ నారాయణపురం



సంస్థాన్ నారాయణపురం తెలంగాణ రాష్ట్రంలో నూతనంగా ఏర్పాటు అయిన కాంగ్రెస్ ప్రభుత్వం కెసిఆర్ మీద బిఆర్ఎస్ పార్టీ మీద కోపంతోని తెలంగాణ చిహ్నాలు మార్పు చేయడం చాలా విడ్డూరమని బిఆర్ఎస్ పార్టీ యువజన విభాగం అధ్యక్షులు రాజునాయక్ అన్నారు.నూతనంగా ఏర్పాటు అయిన ప్రభుత్వం ప్రజల సంక్షేమం అభివృద్ధి మీద దృష్టి పెట్టాలి అంతేకానీ ప్రతికార చర్యలకు పోకూడదని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# కార్మికుల హక్కుల కోసం పోరాడేది సీఐటీయు




టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

సిఐటియు ఆవిర్భావం నుంచి నేటి వరకు సంఘటిత, అసంఘాటిత కార్మికుల సమస్యలపై నిరంతరం సీఐటీయు పోరాటాలు చేస్తుందని, అందుకు కార్మిక వర్గం ఐక్య పోరాటాలకు సిద్ధం కావాలని సిఐటియూ జిల్లా ఉపాధ్యక్షుడు ఈవీఎల్ నారాయణ కార్మికులకు పిలుపు నిచ్చారు. సిఐటియూ 54వ ఆవిర్బవ దినోత్సవాన్ని పునస్కరించు కొని జిల్లా కేంద్రంలో సిఐటియు జిల్లా కార్యాలయంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు ఈవిల్ నారాయణ జండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1970 సంవత్సరంలో ఐక్యత, పోరాటం, నినాదంతో యూనియన్ ఏర్పాటు జరిగినదని, అనేక పోరాటాలు రూప కల్పనతో కార్మిక వర్గం విజయాలు సాధించిందని అన్నారు. ప్రభుత్వాలు విద్యా, వెద్యం ప్రయివేట్ చేయటం వలన కార్మిక వర్గం ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. కార్మిక వర్గం పోరాడి సాధించుకున్న చట్టాలను కార్పరెట్ శక్తుల కొరకు ఆ చట్టాలను నిర్వీర్యం చేసిందన్నారన్నారు. ప్రభుత్వ రంగ సంస్థ లను కేంద్ర ప్రభుత్వం ప్రయివేట్ చేయటం వలన నిరుద్యోగులకు ఉద్యోగాలు లేవని, ఫలితంగా రిజర్వేషన్ విధానాన్ని ప్రభుత్వము దెబ్బ తీస్తుందని అన్నారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా కనీస వేతన చట్టాన్ని సవరించటం ప్రభుత్వాలు విఫలం అయినాయని అన్నారు. హమాలీ, ట్రాన్స్ పోర్ట్ కార్మికులకు సంక్షేమ బోర్డు కొరకు కార్మికులు పోరాటాలు చేస్తున్నారని, సంక్షేమ బోర్డు సాధన కొరకు కార్మికులు ఐక్యంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు శ్రీనివాసరాజ్ సిఐటియు జిల్లా నాయకులు మధుసూదన్, బాల దుర్గయ్య, బాలస్వామి, తదితరులు పాల్గొన్నారు.

# టీజీఆర్జెసి గురుకులలో అడ్మిషన్లు

టైమ్స్ ఆఫ్ వార్త - మెండోరా



మే.30) తెలంగాణ గురుకుల కాలేజ్ పోచంపాడు బాలుర పోచంపాడు బాలికల ఎడపల్లి బాలికల మరియు మద్నూర్ బాలుర కళాశాలలో ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరంలో ఎంపీసీ మరియు బైపీసీలలో మొదటి మరియు రెండవ లిస్టులో సీటు వచ్చి ప్రవేశం పొందిన విద్యార్థులకు మరియొకసారి అవకాశం ఇస్తున్నట్లుగా వెంటనే కళాశాలలో 1-6-2024 వరకు వచ్చి ప్రవేశం పొందాలి లేనిచో సీటు రద్దవుతున్నట్లుగా కళాశాల ప్రిన్సిపాల్ కోఆర్డినేటర్ తార సింగ్ పత్రిక ప్రకటన తెలిపినారు వివరాలకు 9866559693 సెల్ ఫోన్ నెంబరు సంప్రదించగలరు.



జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
శుక్రవారం,
31-05-2023
4

# ఇండియన్ ఎయిర్ ఫోర్స్‌లో అగ్నివీర్ వాయు నియామక ర్యాలీ

## కలెక్టర్ ను కలిసి వివరాలు తెలిపిన వాయు సేన అధికారులు

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ కలెక్టరేట్



భారత వాయు సేన (ఇండియన్ ఎయిర్ ఫోర్స్)లో అగ్నివీర్ వాయు (మ్యూజీషియన్) పోస్టుల నియామకం కోసం నోటిఫికేషన్ జారీ చేయబడినదని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు తెలిపారు.అర్హులైన యువతీ,యువకులు ఆన్ లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.భారత వాయుసేనకు చెందిన వింగ్ కమాండర్ గురుప్రీత్ అత్వాల్, నాన్ కమిషన్డ్ ఆఫీసర్ సందీప్ గురువారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని కలెక్టర్ ఛాంబర్లో జిల్లా పాలనాధికారిని కలిసి అగ్నివీర్ వాయు నియామక ర్యాలీ వివరాలను తెలియజేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.అగ్నివీర్ వాయు (మ్యూజీషియన్) పోస్టుల భర్తీ కోసం భారత వాయు సేన వచ్చే జూలై నెలలో నియామక ర్యాలీ నిర్వహించనుందని తెలిపారు.కాన్పూర్, బెంగుళూరు నగరాలలో ఈ రిక్రూట్మెంట్ ర్యాలీ జరుగుతుందని వివరించారు. పదవ తరగతి ఉత్తీర్ణులై ఉండి, 2004 జనవరి 2 నుంచి 2007 జూలై 2 తేదీ మధ్యన జన్మించిన అవివాహిత స్త్రీ, పురుష అభ్యర్థులు అర్హులని సూచించారు. ప్రత్యేకంగా మ్యూజీషియన్ పోస్టులను భర్తీ చేయనున్నందున పియానో, గిటార్, వయోలిన్, శాక్సోఫోన్, తబలా వంటి సంగీత, వాద్య పరికరాలలో ఏదైనా ఒకదానిలో ప్రావీణ్యం కలిగి ఉన్న సంగీతకారులు మాత్రమే ఆన్ లైన్ ద్వారా దరఖాస్తులు చేసుకోవాలని తెలిపారు. అర్హులైన వారు జూన్ 5 వ తేదీ లోపు ద్వారా ఆన్ లైన్ లో దరఖాస్తులు చేసుకోవాలని సూచించారు.దరఖాస్తు చేసుకున్న వారికి భారత వాయుసేన నుంచి ఆన్ లైన్లో తాత్కాలిక అడ్మిట్ కార్డు జారీ చేయబడుతుందని తెలిపారు. రిక్రూట్మెంట్ ర్యాలీకి సంబంధించిన తేదీ, సమయం, వేదిక తదితర వివరాలను అడ్మిట్ కార్డులో పొందుపరుస్తారని అన్నారు. అడ్మిట్ కార్డు కలిగిన వారిని మాత్రమే రిక్రూట్మెంట్ ర్యాలీకి అనుమతిస్తారని అన్నారు. జిల్లాకు చెందిన అర్హులైన యువతీ, యువకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. కాగా, అగ్నివీర్ వాయు (మ్యూజీషియన్) పోస్టుల నియామకం కోసం ఇండియన్ ఎయిర్ ఫోర్స్ నోటిఫికేషన్ జారీ చేసిన విషయమై విస్తృత ప్రచారం నిర్వహించాలని కలెక్టర్ సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. వాయుసేన అధికారులతో భేటీ అయిన వారిలో కలెక్టర్ తో పాటు, జెడ్పి సీఈఓ ఉష, జిల్లా ఉపాధి కల్పన అధికారి ఎస్. శ్రీనివాస్, జిల్లా విద్యాశాఖ అధికారి దుర్గాప్రసాద్, డి వై ఎస్ ఓ ముత్తెన్న తదితరులు ఉన్నారు.

## ఐదవ రోజు ప్రశాంతంగా ముగిసిన ఇంటర్మీడియట్ పరీక్షలు

### విద్యాధికారి- సత్యనారాయణ

టైమ్స్ ఆఫ్ వార్త - మెదక్ జిల్లా ప్రతినిధి బైండ్ల లక్ష్మణ్

ఈరోజు జరిగిన ఇంటర్మీడియట్ మొదటి సంవత్సర భౌతిక శాస్రం-,అర్ధశాస్రం,పరీక్షలు జిల్లాలో ప్రశాంతంగా ముగిసాయి. మొదటి సంవత్సర పరీక్షలలో జనరల్ విభాగం లో 1919 గాను 1833 విద్యార్థులు హాజరైనారు.ఒకేషనల్ విభాగంలో 101 గాను 97 విద్యార్థులు పరీక్షకు హాజరైనారు.జిల్లాలో ఐదు వ రోజు హాజరు శాతం 96% గా నమోదైంది.రెండవ సంవత్సర భౌతిక శాస్రం-అర్ధశాస్రం-,పరీక్షలు జిల్లాలో ప్రశాంతంగా ముగిసాయి. రెండవ సంవత్సర పరీక్షలలో జనరల్ విభాగం లో 670 గాను 633 విద్యార్థులు హాజరైనారు. ఒకేషనల్ విభాగంలో 39 గాను 38 విద్యార్థులు పరీక్షకు హాజరైనారు.జిల్లాలో ఐదు వ రోజు హాజరు శాతం 95% గా నమోదైంది.జిల్లా లో ఉన్నపాపన్నపేట, టేక్మాల్,పెద్దశంకరంపేట్,పరీక్షల కేంద్రాలను ఇంటర్ విద్యాధికారి సత్యనారాయణ,గారు మరియు పరీక్షల కేంద్రాలను జిల్లాలో చిన్నశంకరంపేట,చేగుంట,తూప్రాన్, కమిటీ సభ్యులు శశిధర్ గారు మరియు అశోక్ గారు జిల్లాలో ఉన్న కౌడిపల్లి, నర్సాపూర్, పరీక్షా కేంద్రాలను ఫ్లైయింగ్ స్క్వాడ్ బృందం పర్యవేక్షించారు.

## జీతాలు చెల్లించకుంటే కలెక్టరేట్ ముట్టడి : జీపీ కార్మికులు



టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి

తమకు 6నెలలుగా జీతాలు లేవని, జీతాలు చెల్లించకుంటే వచ్చేనెల 26న జిల్లా కలెక్టర్ కార్యాలయాన్ని ముట్టడిస్తామని ఎడపల్లి మండలంలోని 17గ్రామపంచాయతీలకు చెందిన గ్రామ పంచాయతీ కార్మికులు స్పష్టం చేశారు. గురువారం వారు మండల జూనియర్ అసిస్టెంట్ కి అందజేసిన వినతి పత్రంలో సమ్మెకు సంబంధించిన వివరాలను వెల్లడించారు..ఈ సందర్భంగా తెలంగాణ గ్రామ పంచాయతి ఎంప్లాయిస్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కమిటీ సభ్యురాలు పద్మ మాట్లాడుతూ... ప్రభుత్వం తమకు గత 6నెలలుగా జీతాలు చెల్లించడం లేదని,దీంతో కుటుంబ భారం అధికమై అప్పుల పాలవుతున్నామని అన్నారు. ఇందులో భాగంగా జూన్ 10వ తారీఖు నుండి దశలవారీగా పోరాటాలు చేస్తామని, జూన్ 26 తారీకు నాడు జిల్లా కలెక్టర్ కార్యాలయాన్ని ముట్టడి చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎడపల్లి మండల గ్రామపంచాయతీ మండల కార్యదర్శి సిహెచ్ లక్ష్మణ్, సభ్యులు కె రాజయ్య, కేలక్ష్మి, లింగం, బి సాయమ్మ, సిహెచ్ గోపి, భూమవ్వ, రాధా, నాగమణి,బాలమణి, తదితరులు పాల్గొన్నారు.

## బహుజన లెఫ్ట్ పార్టీ - బిఎల్పి జెండాలో గుర్తులు



### ఇక నుంచి సుత్తి, కొడవలి, అశోక చక్రం తో బి ఎల్ పి జెండా

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

మార్క్సిజం అంబేద్కరిజం సైద్ధాంతిక ఆలోచన విధానపు దృక్పథంతో బహుజన శ్రామిక ప్రజాస్వామ్య రాజ్యాధికారం లక్ష్యంగా ఉద్యమిస్తున్న బహుజన లెఫ్ట్ పార్టీ-బిఎల్ పి జెండా ఇక నుంచి "నీల్ లాల్"జెండాపై సుత్తి, కొడవలి,అశోక చక్రం చిహ్నం కలిగి ఉంటుదని బహుజన లెఫ్ట్ పార్టీ-బిఎల్ పి రాష్ట్ర అధ్యక్షుడు నల్లా సూర్య ప్రకాష్ వెల్లడించారు.ఈ సందర్భంగా నల్లకుంట హైదరాబాద్ లోని రాష్ట్ర కార్యాలయంలో బిఎల్పీ జెండాను ఆవిష్కరించారు.ఇండియా ప్రత్యేక సమస్యలపై ప్రత్యేక ఉద్యమాలకు బాటలు వేసిన స్వయం గౌరవ కమ్యూనిస్టు పార్టీ నిర్మాత కామ్రేడ్ పెరియార్ తమిళనాడు,మార్క్సిజం అంబేద్కరిజం సైద్ధాంతిక పునాదులపై సత్యశోధక్ కమ్యూనిస్టు పార్టీ నిర్మా ణానికి ప్రయత్నం చేసిన కామ్రేడ్ శరత్ పాటిల్ మహా రాష్ట్ర, కుల,వర్గ జమిలి సైద్ధాంతిక తత్త్వవేత్తలైన కామ్రేడ్స్ ఉసా,మారోజు వీరన్న,మద్దికాల ఓంకార్, కుల,వర్గ సైద్ధాంతిక గ్రంథ రచయిత బొజ్జా తారకం, కె.జి.సత్యమూర్తి (శివసాగర్) భీం రెడ్డి నర్సింహారెడ్డి ల వరకు మార్క్సిజం-అంబేద్కరిజం సైద్ధాంతిక పునాదుల నిర్మాణాన్ని బలోపేతం చేయడానికి జరిగిన కృషిని, బిఎల్ఎఫ్ భాగస్వామ్య పార్టీలు మహానీయుల లక్ష్య సాధన కోసం కృషి చేస్తున్న విషయం తెలిసిందే అన్నారు.దాంట్లో భాగంగా బహుజన లెఫ్ట్ పార్టీ- బిఎల్ పి తన స్వతంత్ర సాధిస్తూనే భావ సారూప్యత పార్టీలు, సంఘాలు, వ్యక్తులతో కలిసి ప్రయాణం చేస్తుందని తెలియజేస్తూ జైభీం, లాల్ సలాంలతో దండి వెంకట్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బహుజన లెఫ్ట్ పార్టీ-బిఎల్ పి రాష్ట్ర కమిటి తరపున సంతోషం వ్యక్తం చేశారు.

## హయత్‌నగర్‌లో నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

### హయత్ నగర్ ఏఈ బి. ఆంజనేయులు

టైమ్స్ ఆఫ్ వార్త - ఎల్బీనగర్ ప్రతినిధి:

ఫీడర్ నిర్వహణ, విద్యుత్ సరఫరా తీగలకు ఆటంకం కలిగించే చెట్ల కొమ్మల తొలగింపు వలన 33/11 కె.వి మదర్ డైరీ ఎస్ఎస్ నుండి 11 కె.వి విజయనగర్ కాలనీ ఫీడర్ లో ఉదయం 10:30 గంటలనుండి మధ్యాహ్నం 1:00 గంట వరకు విద్యుత్ సరఫరా లో అంతరాయం ఏర్పడుతుందని దీని ప్రభావంతో ప్రగతి నగర్, విజయనగర్ కాలనీ, బృందావన్ కాలనీ, వినాయక నగర్, లింగమయ్య వెంచర్, ఆర్టీసీ కాలనీలో విద్యుత్ సరఫరా నిలిపివేయడం జరుగుతుందని, 33/11 కె.వి మదర్ డైరీ ఎస్ఎస్ నుండి 2.11 కె.వి శివం హిల్స్ ఫీడర్ మధ్యాహ్నం 2:00 గంటల నుండి సాయంత్రం 4:30 గంటల వరకు విద్యుత్ సరఫరా లో అంతరాయం ఏర్పడుతుందని దీని ప్రభావంతో ప్రియదర్శిని కాలనీ, ప్రగతి నగర్, సి ఎస్ ఆర్ కాలనీ, నాగార్జున కాలనీ, వర్ధన్గర్, దుర్గా నగర్, శివం హిల్స్, విష్ణు నగర్, రాజరాజేశ్వరి కాలనీ, ఎల్లారెడ్డి కాలనీ, పవనగిరి కాలనీ, కేవీయన్ రెడ్డి నగర్, శ్రీరామ్ నగర్, శ్రీకృష్ణ హిల్స్ ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా లో అంతరాయం ఏర్పడుతుందని హయత్ నగర్ ఏఈ బి. ఆంజనేయులు తెలిపారు. విద్యుత్ సరఫరా లో అంతరాయానికి ప్రజలు సహకరించవలసిందిగా ఆయన విజ్ఞప్తి చేశారు.

## రెవెన్యూ సిబ్బందిపై మొరం మాఫీయా దాడి.. పోలీసులకు పిర్యాదు..

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి





చేస్తున్నది అక్రమ దందా..దాన్ని అడ్డుకునేందుకు వెళ్లిన రెవెన్యూ అధికారులపై వారి ప్రతాపాన్ని చూపారు. అడ్డుకున్న వారిపై దాడి చేస్తూ ఆమాఫియా దౌర్జన్యానికి పాల్పడ్డారు. ఈసంఘటన ఎడపల్లి మండలంలోని ఠానాకలాన్, కుర్నాపల్లి గ్రామాల శివారులో గురువారం చోటు చేసుకుంది. దీంతో రెవెన్యూ అధికారులు పోలీసులకు పిర్యాదు చేశారు.వివరాలు ఇలావున్నాయి. ఎడపల్లి మండలలోని ఠానాకలాన్,కుర్నాపల్లి గ్రామ శివారులో గత రెండు రోజులుగా కొంతమంది అక్రమార్కులు అక్రమంగా మొరం తవ్వి తరలిస్తున్నట్లు రెవెన్యూ అధికారులకు సమాచారం అందింది.దీంతో తహసిల్దార్ ధన్వాల్ మండల ఆర్ఐ వినోద్ ను, మరో ఇద్దరు వీఆర్ఏలను మొరం తవ్వుతున్న ప్రదేశానికి పంపారు.రెవెన్యూ అధికారులు వెళ్ళినా మొరం మాఫీయా మొరం తవ్వకాలను ఆపకుండా ట్రాక్టర్ లో నింపుతూ తరలిస్తున్నారు. మొరం తవ్వకాలకు అనుమతి లేదని మొరం తవ్వడం ఆపాలని కోరినా ఆపకుండా తవ్వడం చేపట్టారు. దీన్ని అడ్డుగా వెళ్లిన ఓ విఆర్ఏను జేసిబితో నెట్టి వేశారు.ట్రాక్టర్ లో మొరం తరలింపును అడ్డుకున్న మరో విఆర్ఎ ను ట్రాక్టర్ తో ఢీ కొట్టడానికి యత్నించారు.దీంతో రెవెన్యూ అధికారులు గట్టిగా ప్రతిఘటించగామొరం మాఫియా జేసిబి,ట్రాక్టర్లతో అక్కడినుంచి పరారయ్యారు.అంతటితో ఆగక కుర్నాపల్లి గ్రామస్తులను రెవెన్యూ అధికారులమీదికి ఉసు గొల్పడంతో దాదాపు 30మంది అధికార్లను చుట్టూ ముట్టి తీవ్రంగా దుర్భాషలాడారని ఆరోపిస్తూ ఆర్ఐ వినోద్, విఆర్ఎలు ఎడపల్లి పోలీసు స్టేషన్ లో పిర్యాదు చేశారు. తమ సిబ్బందిపై మొరం మాఫియా దౌర్జన్యం పట్ల తహసీల్దార్ ధన్వాల్ ఆగ్రహం వ్యక్తం చేశారు.

## మరణించిన సిబ్బంది కుటుంబానికి చెక్ వంపిణి చేసిన పోలీస్ కమీషనర్



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ క్రైమ్

పోలీసు శాఖలో కానిస్టేబుల్ గా పనిచేస్తున్న కె. రామాంజనేయ రెడ్డి ఇటీవల మృతి చెందడంతో ఆ కుటుంబానికి పోలీస్ శాఖ తరపున ఆర్థిక సాయం అందజేశారు. కే. రామాంజనేయరెడ్డి (976), 5వ టౌన్ లో విధులు నిర్వహిస్తూ అనారోగ్యంతో మరణించారు. భద్రత ఎక్స్‌గ్రేషియా రూపంలోగల చెక్కు రూ. 8,00,000/-( ఎనిమిది లక్షల రూపాయల ) చెక్కును పోలీస్ కమిషనర్ కార్యాలయంలో పోలీస్ కమీషనర్ కల్మేశ్వర్ సింగెనవార్ చేతుల మీదుగా రామాంజనేయరెడ్డి సతీమణి కె. రోజా కు చెక్కును అందజేశారు. నిజామాబాద్ ఎ.ఎస్.పి శేషాద్రిని రెడ్డి, ట్రెయినీ ఐ.పి.యస్, బి. చైతన్య రెడ్డి, అదనపు డి.సి.పి (అడ్మిన్ ) బి. కోటేశ్వరరావు, ఎ.ఓ శ్రీనివాస్ రావు, ఆఫీస్ సూపరింటెండెంటులు, డి.పి. ఓ సిబ్బంది, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## జిడికె 11ఇంక్లైన్ గని ప్రమాదంపై డిజిఎంఎస్ విచారణ నిర్వహించాలి

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-



గోదావరిఖని ఆర్జి 1 ఏరియాలోని జిడికె 11ఇంక్లైన్ గనిలో బుధవారం రాత్రి బదిలీలో జరిగిన ప్రమాదంలో సెంటినరీ కాలనీ చెందిన ఎల్డిహెచ్ ఆపరేటర్ ఇజ్జగిరి ప్రతాప్ అక్కడికక్కడే మృతి చెందాడని, గని ప్రమాదంపై డిజిఎంఎస్ అధికారులు విచారణ నిర్వహించాలని సింగరేణి కాలరీస్ లేబర్ యూనియన్ (టిఎన్టియుసి) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఠాకూర్ మణిరాం సింగ్ గురువారం ప్రకటనలో డిమాండ్ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఇటువంటి ఘోర ప్రమాదం సింగరేణి అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనమని ఆరోపించారు. గని ప్రమాదాలలో ఎంతో మంది కార్మికులు తమ ప్రాణాలు కోల్పోతున్నప్పటికీ, యాజమాన్యానికి ఉత్పత్తిపై ఉన్న శ్రద్ధ రక్షణ లేదని ఆరోపించారు. గనిలో జరిగిన ప్రమాదానికి సేఫ్టీ జిఎం ను వెంటనే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. తరచు ప్రమాదాలు జరగకుండా డిజిఎంఎస్ అధికారులు న్యాయ విచారణ జరిపి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. గని ప్రమాదంలో మరణించిన ఇజ్జగిరి ప్రతాప్ కుటుంబానికి రెండు కోట్ల రూపాయల ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని, ప్రతాప్ కుటుంబంలో ఒకరికి తక్షణమే ఉద్యోగం కల్పించాలన్నారు. అదేవిధంగా భవిష్యత్తులో ఇలాంటి ప్రమాదాలు పునరావృతం కాకుండా పకడ్బందీ రక్షణ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు గద్దల నారాయణ, కొంచెం భూపతి, బెల్లంపల్లి ఏరియా నాయకులు ఓ జీవరత్నం, డి చంద్రమౌళి తదితరులు పాల్గొన్నారు.

## సిఐటియుతోనే కార్మికుల్లో చైతన్యం



టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-

కార్మికుల సమస్యలు ఏదైనా కార్మికులు చైతన్యవంతులను చేయడం సిఐటియుతోనే సాధ్యమని సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్(సిఐటియు)డిప్యూటీ ప్రధాన కార్యదర్శి నాగరాజు గోపాల్ తెలిపారు. సిఐటియు ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని సింగరేణి ఏరియాలోని కాసీపేట 2 గని పై గని పిట్ కార్యదర్శి బుద్దె సురేష్ అధ్యక్షతన నిర్వహించిన వేడుకలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై, యూనియన్ పతాకాన్ని ఆవిష్కరించారు.అనంతరం నాగరాజ్ గోపాల్ మాట్లాడుతూ,కార్మిక వర్గాన్ని ఎప్పటికప్పుడు చైతన్యవంతం చేసుకుంటూ,కార్మిక సంఘాల మధ్య ఎన్ని వైరుధ్యాలు ఉన్న, వాటిని కలిపి పోరాటాలలో భాగస్వామ్యం తీసుకురావడానికి ఐక్యత పోరాటం అనే నినాదంతో ఏర్పడిన యూనియన్ సిఐటియు మాత్రమేనని తెలిపారు.సిఐటియు ఏర్పడిన తర్వాతనే దేశంలో కార్మిక సంఘాలను కలుపుకుంటూ,ఎన్నో ఐక్య పోరాటాలు చేసి, దేశవ్యాప్త సమ్మె లను విజయవంతం చేయడం జరిగిందన్నారు.ప్రస్తుత కాలంలో కార్మికులతో కలిసి పనిచేసుకుంటూ,సమస్యలు తెలుసుకుంటూ,సమస్యల పరిష్కారానికి యాజమాన్యంపై ఒత్తిడి తీసుకురావడం కేవలం సిఐటియు నాయకులతోనే సాధ్యమవుతుందని తెలిపారు. సమస్య ఏదైనా సిఐటియు మొదట లేవనెత్తుతుందని, ఆ తర్వాత మిగిలిన సంఘాలు స్పందిస్తాయన్నారు. అందులో భాగంగానే సింగరేణిలో కార్మికులకు సొంతింటి కలకై నిరాహార దీక్షతో కదిలించడం, అలవెన్సపై ఐటీ మాఫీ అంశంపై నిర్విరామంగా కార్మికులకు అవగాహన కల్పిస్తూ చేస్తున్న పోరాటం వలన నేడు ప్రభుత్వం సైతం స్పందించాల్సి వచ్చిందన్నారు. త్వరలోనే కార్మికులందరూ ఐక్యంగా పోరాటం చేసి, వాటిని సాధించుకోవాలని పిలుపునిచ్చారు. అనంతరం గని సమస్యలపై గని మేనేజర్ లక్ష్మీనారాయణ తో సమావేశమై, సమస్యలు ఆయన దృష్టికి తీసుకువెళ్లారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గని బ్యాంక్ హెడ్ పైన ఉన్న షెడ్డు చిన్నదిగా ఉండటంతో ఎండ వేడిమి కి కార్మికులు తట్టుకోలేకపోతున్నారని, ఎండ బారి నుండి ఉపశయం పొందేందుకు తాత్కాలికంగా గ్రీన్ మ్యాట్ కట్టించాలని కోరారు. దానికి కానీ మేనేజర్ సానుకూలత వ్యక్తం చేస్తూ అధికారుల దృష్టికి తీసుకువెళ్తామని హామీ ఇచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గని అసిస్టెంట్ కార్యదర్శి ధనిశెట్టి సురేష్, ఆర్గనైజర్ విద్యాసాగర్, నాయకులు కనకం రమేష్, పోశం, అల్లి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## గ్యాంగ్‌స్టర్ చోటారాజన్‌కు యావజ్జీవ కాగారార శిక్ష

సెంట్రల్ ముంబైలోని గాందేవిలో గోల్డెన్ క్రౌన్ హోటల్ నిర్వహిస్తున్న జాయా షెట్టిని 2001లో హత్య చేసిన కేసులో గ్యాంగ్‌స్టర్ చోటా రాజన్‌కు ముంబైలోని ప్రత్యేక కోర్టు గురువారం యావజ్జీవ కారాగార శిక్ష విధించింది. జయా షెట్టి హత్య కేసులో చోటా రాజన్‌ను దోషిగా మహారాష్ట్ర కంట్రోల్ ఆఫ్ ఆర్గనైజ్డ్ క్రైమ్ యాక్ట్(ఎంసిఓసిఎ) కింద నమోదయ్యే కేసుల కోసం ఏర్పాటు చేసిన ప్రత్యేక కోర్టు నిర్ధారించింది. చోటా రాజన్‌కు యావజ్జీవ కారాగార శిక్ష విధిస్తూ ప్రత్యేక కోర్టు న్యాయమూర్తి ఎఎం పాటిల్ తీర్పు వెలువరించారు. 2001 మే 4న చోటా రాజన్‌కు చెందిన ముఠా సభ్యులు హోటల్‌లోని మొదటి అంతస్తులో జయా షెట్టిని కాల్చి చంపారు. హోటల్ మేనేజర్ ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా పోలీసులు కేసు నమోదు చేశారు. చోటా రాజన్ గ్యాంగు సభ్యుడైన హేమంత్ పూజారి నుంచి జయా షెట్టికి డబ్బు కోసం బెదిరింపు కాల్స్ వచ్చాయని, డబ్బు చెల్లించకపోవడంతో ఆయనను హత్య చేశారని పోలీసుల దర్యాప్తులో తేలింది. ఇదే హత్య కేసులో ఇద్దరు నిందితులకు శిక్ష పడగా సాక్ష్యాలు లేని కారణంగా ఒక నిందితుడు నిరపరాధిగా విడుదలయ్యాడు.

TIMES OF VARTHA (31-05-24)ff_times of varha main (13-2).qxd 5/31/2024 5:34 AM Page 5



## ఐక్య పోరాలతోనే కార్మికుల సమస్యలు పరిష్కారం



టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-

కార్మికులు కార్మిక సంఘాల ఐక్య పోరాటాలతోనే కార్మికుల సమస్యలు పరిష్కారమవుతాయని సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు) బ్రాంచ్ అధ్యక్షుడు ఎస్ వెంకటస్వామి తెలిపారు. సిఐటియు 55వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని గురువారం సింగరేణి ఏరియాలోని కేకే 5 గని పై నిర్వహించిన వేడుకలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా గని పిట్ కార్యదర్శి సంకె వెంకటేష్ యూనియన్ పథకాన్ని ఆవిష్కరించారు. అనంతరం వెంకటస్వామి మాట్లాడుతూ, దేశంలో ఉన్న కార్మికులను కార్మిక సంఘాలను ఐక్యం చేసి, యాజమాన్యాలపై ఐక్య పోరాటాలు చేయించడమే లక్ష్యంగా గత 54 సంవత్సరాలుగా అలుపెరుగని పోరాటాలు చేస్తూ, కార్మిక వర్గాన్ని చైతన్యవంతం చేసుకుంటూ సిఐటియు ముందుకు పోతుందన్నారు. ముఖ్యంగా కార్మిక సంఘాల మధ్య ఉన్న వైరుధ్యాలను తొలగించి, వాటిని ఏకతాటిపై తీసుకురావడానికి సిఐటియు కృషి చేస్తుందని, భవిష్యత్తులోనూ ఇదే విధంగా కృషి చేస్తూ, ఐక్య పోరాటాలు నిర్వహిస్తామని స్పష్టం చేశారు. కార్మిక సంఘాలు కార్మికుల శ్రేయస్సు కోసం కాకుండా, ప్రభుత్వాలకు మద్దతుగా పనిచేయడం సరికాదని, అలాంటి కార్మిక సంఘాల వల్ల కార్మిక వర్గానికి నష్టం వార్డులుతుందని తెలిపారు. ప్రస్తుతం ఉన్న కార్మిక సంఘాల నాయకులు పూర్తిగా కష్టించి వారి విధులను వారు నిర్వర్తించడానికి వెనకాడుతూ, పైపైన తిరుగుతూ ఉండటం మానుకొని, కార్మికులతో కలిసి పని చేసుకుంటూ, కార్మికుల బాధలను ఎప్పటికప్పుడు తెలుసుకొని, యజమాన్యంపై ఒత్తిడి చేసి, సమస్యలు పరిష్కరించాలని సూచించారు. యాజమాన్యానికి అనుకూలంగా ఉండటం వల్ల గనులలో ప్రమాదాలు జరుగుతున్నాయని, అటువంటి కమిటీలలో ఉన్న భాగస్వామ్యం ఉన్న కార్మిక సంఘాల నాయకులు బాధ్యతగా వ్యవహరిస్తే, ప్రమాదాలకు ఆస్కారం ఉండదన్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు జోరుక వెంకటేష్, దొండ నవీన్, ఆదర్శ్, శ్రీనివాస్, శివకుమార్, చైతన్య రెడ్డి, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ భూములను కాపాడండి



టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-

కబ్జాదారుల కబంధ హస్తాల నుండి ప్రభుత్వ భూములను కాపాడి, వాటిని నిజమైన పేదవారికి పంచి ఇవ్వాలని ఎంసిపిఐ(యు) జిల్లా సహాయ కార్యదర్శి పసుపులేటి వెంకటేష్ డిమాండ్ చేశారు. బెల్లంపల్లిలో ప్రభుత్వ భూములను కబ్జా చేస్తున్న వారిపై తగిన చర్యలు తీసుకోవాలని గురువారం బెల్లంపల్లి ఆర్డీవోకి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, బెల్లంపల్లి పట్టణంలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ముందు గల లక్షల రూపాయలు విలువచేసే ప్రభుత్వ భూమిని కబ్జా చేసి, సిమెంట్ పలకలతో ప్రహరీ గోడ నిర్మించిన వారిపై తగు చర్యలు తీసుకోవాలని కోరారు. బెల్లంపల్లిలో ప్రభుత్వ భూములను కబ్జా చేస్తూ, వెంచర్లు పెడుతూ, లక్షలాది రూపాయలకు బేరసారాలు చేస్తున్నారని, ఈ విషయాన్ని సంబంధిత ప్రభుత్వ అధికారుల దృష్టికి తీసుకువెళ్లిన, పత్రికల్లో నిరంతరం వార్తా కథనాలు వస్తున్న, చోద్యం చూస్తూ, కమిటీ వేస్తున్నామని, వేశామని చెప్పడమే తప్ప, ఆ కమిటీ పని ఎక్కడ కనిపించట్లేదన్నారు. పేదవాడు తన తాత ముత్తాతలు నుండి నివసించే గుడిసె శిథిలావస్థలో ఉంటే, దానిని తీసేసి, కొత్త గుడిసె నిర్మించుకుంటే, దానిని వ్యతిరేకిస్తూ, బుల్డోజర్ లతో కూలగొడుతున్నారని విమర్శించారు. కబ్జాదారులు యదేచ్ఛగా కబ్జా చేస్తే మాత్రం చూస్తూ ఉంటున్నారని ఆరోపించారు. బెల్లంపల్లి ప్రభుత్వం పాలిటెక్నిక్ కళాశాల ముందుగా లక్షల రూపాయలు విలువచేసే ప్రభుత్వ భూమిని కొంతమంది వ్యక్తులు కబ్జా చేసి, వందలాది ట్రాక్టర్లతో మట్టి నింపుతున్నారని, గత రెండు నెలల క్రితమే ఈ విషయాన్ని బెల్లంపల్లి తహశీల్దార్ దృష్టికి తీసుకువెళ్లిన, ఇంతవరకు స్పందించలేదని ఆరోపించారు. వెంటనే కబ్జాలు దారులపై బెల్లంపల్లి తహశీల్దార్ పై చర్యలు తీసుకోవాలని, ప్రభుత్వ భూములను కాపాడాలని డిమాండ్ చేశారు.

## జీలుగ విత్తనాల పంపిణీ



టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-

మండల పరిధిలోని రైతులకు మండల కేంద్రంలోని ఆగ్రోస్ రైతు సేవా కేంద్రంలో గురువారం వ్యవసాయ అధికారులు జీలుగ విత్తనాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా వ్యవసాయ అధికారి ఎల్తూరి సురేఖ హాజరై, రైతులకు విత్తనాలు అందజేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ, మండలానికి 100 బస్తాల జీలుగ విత్తనాలు వచ్చాయని, ఒక బస్తా 30 కిలోల ఉండి, రెండున్నర ఎకరాలకు సరిపోతుందని, విత్తన బస్తా ధర 1116 రూపాయలు ఉంటుందన్నారు. పచ్చి రొట్ట వాడకం ద్వారా భూసారం పెరగడమే కాకుండా, నేలలో ఉపయోగపడే సూక్ష్మజీవుల అభివృద్ధి జరిగి, నేల గుల్లగా మారి, పంటకు బలమైన వేరు వ్యవస్థ ఏర్పాటు చేస్తుందని, దాంతో రైతులకు అధిక దిగుబడులు వస్తాయని సూచించారు. చౌడు నివారణకు జీలుగ సాగు కీలకంగా పనిచేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ విస్తరణ అధికారులు ముత్యం తిరుపతి, సుధారాణి, ఆగ్రోస్ రైతు సేవా కేంద్రం యజమాని సంగ వెంకటేష్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# కోర్టు కేసులో ఉన్న భూమిలో అక్రమంగా బోర్లు..

- నిబంధనలకు నీళ్లు, వాల్టా చట్టానికి తూట్లు
- రౌడీలను కాపలా పెట్టి ఆరు బోర్లు వేసిన వైనం
- పట్టించుకోని రెవెన్యూ సిబ్బంది
- పోలీసులకు ఫిర్యాదు చేస్తే స్పందించని పోలీసులు

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి

అధికారులను తప్పుదోవ పట్టించేందుకు ప్రయత్నించడంతో పాటు అక్రమాన్ని సక్రమం చేసుకునే విధంగా వివాదంలో ఉన్న భూమిలో ఆరు బోర్లు వేసి కోటం తప్పు దోవ పట్టిస్తున్న సంఘటన 1007 సర్వే నంబర్ లో బయటపడింది. కోర్టు వివాదంలో ఉన్న భూమిలో అక్రమంగా బోర్లు వేసిన పట్టించుకునే నాథుడు కరువయ్యారు. వాల్టా చట్టానికి నిబంధనలకు తూట్లు పడుతూ అక్రమంగా బోర్లు వేసినా సంబంధిత అధికారులు స్పందించడం లేదు. చట్టాన్ని చేతిలోకి తీసుకుని రౌడీ మూకల కనుసైగల్లో అక్రమంగా ఒకే చోట ఆరు బోర్లు వేసిన సంబంధిత అధికారులు ఏమాత్రం పట్టించుకోకపోవడం వారి అవినీతికి నిదర్శనం. నిబంధనల ప్రకారం బోర్లు వేయాలంటే రెవెన్యూ అధికారులచే వాల్టా చట్టం కింద అనుమతి తీసుకోవాల్సి ఉంటుంది. అయితే రెవెన్యూ అధికారుల నుండి ఎలాంటి అనుమతి తీసుకోకుండా అక్రమంగా బోర్లు వేయడం చట్ట విరుద్ధం. కూకట్ పల్లి మండలంలోని ఖైతలాపూర్ సమీపంలో గల 1007 సర్వేనెంబర్ లో దాకా రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి తోపాటు మరికొందరికి 36 ఎకరాల భూమి ఉంది. అయితే ఆ భూమి గత కొన్ని సంవత్సరాలుగా కోర్టు కేసులో ఉంది. అయితే ఎన్నికల కోడ్ లో ఉద్యోగులు బిజీబిజీగా ఉండగా అక్రమ దారులు రౌడీల సహకారంతో ఒకే చోట ఆరు



బోర్లు వేయడం విశేషం. ఈ విషయమై ఓ వర్గం వారు రెవెన్యూ అధికారులకు ఫిర్యాదు చేయగా రెవెన్యూ అధికారులు చర్యలు తీసుకోవడానికి ప్రయత్నించినప్పటికీ పోలీసు అధికారులు ఏం మాత్రం సహకరించడం లేదని తెలుస్తోంది. గత ప్రభుత్వ హాయంలో అవినీతికి మరిగిన అధికారులు ప్రస్తుత ప్రభుత్వంలో సైతం అక్రమాలు జరిగినప్పటికీ పట్టించుకోకపోవడం వారి నిర్లక్ష్యానికి అద్దం పడుతుంది. తమ భూమిలో అక్రమంగా ఆరు బోర్లు వేసారని రెవెన్యూ అధికారులకు ఫిర్యాదు చేయగా వాటిని సీజ్ చేసేందుకు రెవెన్యూ అధికారులు సిద్ధమయ్యారు. అయితే పోలీస్ ప్రొటెక్షన్ కోసం రెవెన్యూ అధికారులు ఫిర్యాదుదారున్ని అల్లాపూర్ పోలీసులకు ఫిర్యాదు చేసి ప్రొటెక్షన్ కోరాల్సిందిగా సూచించారు. అక్రమంగా వేసినారు బోర్లను సీజ్ చేసేందుకు రెవెన్యూ అధికారులు సుముఖంగా ఉన్నప్పటికీ పోలీసులు మాత్రం రెవెన్యూ అధికారులకు సహకరించకపోవడం పోలీసు అధికారుల నిర్లక్ష్యానికి అద్దం పడుతుంది. గత ప్రభుత్వంలో అధికారపక్షం వారికి పూర్తి మద్దతు తెలిపిన పోలీసు అధికారులు ప్రస్తుతం ఫిర్యాదు చేసినప్పటికీ పట్టించుకోకపోవడం బట్టి చూస్తే ఇంకా ఈ రాష్ట్రంలో బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నట్లు భ్రమలో ఉన్నారన్న సందేహం వ్యక్తం అవుతుంది. ఇప్పటికైనా సంబంధిత పోలీసు ఉన్నతాధికారులు ఆదేశాలు జారీ చసి అక్రమంగా బోర్లు వేసిన వారిపై చర్యలు తీసు కున్నందుకు ఆదేశాలు జారీ చేయాలని బాధితులు కోరుతున్నారు.

## సకాలంలో ఏక రూప దుస్తులు అందజేయాలి : డిఆర్డిఓ కిషన్

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-



పాఠశాలలు ప్రారంభం అయ్యే లోపు ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు సకాలంలో పాఠశాల ఏక రూప దుస్తులు అందజేయాలని డిఆర్డిఓ కిషన్ సూచించారు. గురువారం ఆయన మండల కేంద్రంలో నిర్వ హిస్తున్న ఏకరూప దుస్తుల కుట్టు కేంద్రాన్ని సందర్శించి, యూనిఫాం లు తొందరగా కుట్టి, సకాలంలో విద్యార్థులకు అందజేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మండల ఎంపిడిఓ ఎన్ రాజేశ్వర్, ఎంపిఓ బీరయ్య, ఉపాధి హామీ ఏపిఎం రబియా సుల్తానా, సిసి లు తదితరులు పాల్గొన్నారు.

## కర్రే రాజు కుటుంబాన్ని సందర్శించిన సింగరేణి సిఎండి



టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-

ఇటీవల ఏరియా స్టోర్స్ లో జరిగిన ప్రమాదంలో మరణించిన కాసీపేట 2 గని జనరల్ మజ్దూర్ ఉద్యోగి కర్రే రాజు కుటుంబాన్ని గురువారం సింగరేణి సిఎండి ఎన్ బలరాం నాయక్,ఏరియా జనరల్ మేనేజర్ ఏ మనోహర్ లతో కలిసి పరామర్శించారు.గురువారం బెల్లంపల్లి పట్టణంలోని కన్నాల గ్రామంలో కర్రె రాజు ఇంటికి వెళ్లి,వారి కుటుంబ సభ్యులను పరామర్శించి,వారికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. అనంతరం సిఎండి బలరాం నాయక్ మాట్లాడుతూ, కర్రే రాజు కుటుంబానికి రావలసిన అన్ని టెర్మినల్ బెనిఫిట్స్ సకాలంలో వచ్చేలాగా చూడాలని అధికారులకు సూచించామని, అదేవిధంగా అతని భార్యకు సైతం త్వరలోనే ఉద్యోగం వచ్చేలా చూస్తామని హామీ ఇచ్చారు. ఈకార్యక్రమంలో సింగరేణి అధికారులు పాల్గొన్నారు.

# దేశంలోనే మొట్టమొదటి సారిగా జలకన్యల విన్యాసాలు

### కూకట్ పల్లిలో అండర్ వాటర్ టన్నెల్ ఎక్స్పో

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి

నగరంలో వేసవి సెలవులు వల్ల విద్యార్థులు ఇంటిపట్టునే ఉండడంతో తల్లిదండ్రులకు ఎదురయ్యే సవాళ్లు పిల్లలు అతిగా మొబైల్ వాడకం గేమ్స్ ఆడిట్ అవడం వంటి విషయాలు వినడానికి చూడ్డానికి చిన్నమైనా పిల్లలు తల్లిదండ్రులకు తలనొప్పిగా పరిణమిస్తున్నాయి. ఇటువంటి క్రమంలో ఇంటి పట్టున ఉంటూ ఉన్ పిల్లలకు ఎంటర్టైన్మెంట్ తో పాటు ఇతర వ్యాపకాలు వైపు పిల్లలను మళ్లించాలంటే తల్లిదండ్రులకు అది ఒక పెద్ద సవాల్ ఇటువంటి తరుణంలో నగరంలోని కూకట్పల్లిలో ఏర్పాటు చేసిన అండర్ వాటర్ టన్నెల్ ఎక్స్పో పిల్లలకు పెద్దలకు గొప్ప అనుభూతిన మిగులుస్తుందటంలో ఎటు వంటి సందేహం లేదు. దేశంలోనే మొట్ట మొదటి సారిగా స్కూబా డైవింగ్, జలకన్యల విన్యాసాలు వంటివి చిన్నపిల్లల నుండి పెద్దవారి వరకు విపరీతంగా ఆకట్టుకుంటున్నాయి ఇది తిరుగులేని వాస్తవం ఒక్కసారి ఈ ఎక్స్పోజింగ్ సందర్శించిన ఎవరైనా పదేపదే ఈ ఎగ్జిబిషన్కు వెళ్లాలని కోరుకోవడం ఎంత మాత్రం విశేషం కాదు.ఎందుకంటే నిర్వాహకులు ఏర్పాటుచేసిన విశేషాల సమా హారమే ఈ అండర్ వాటర్ టన్నెల్ ఎక్స్పో. ప్రతివారం



కొత్త కొత్త విశేషాలను సరికొత్త ఎంటర్టైన్మెంట్ పరి చయం చేయడంలో నిర్వాహకులు రాజారెడ్డి ముందున్నారు. వీటితో పాటు పిల్లలు పెద్దలు జెయింట్ వీల్ వంటి వాటిపై ఎక్కి తిరగడం ద్వారా సరికొత్త మూట కట్టుకుంటున్నారు.ఎక్స్పోలో ఫుడ్ కోర్టుల వెరైటీలు జిహ్వాచాపల్యం ఉన్నవారికి చక్కని సమాధానం. విజ్ఞానం వినోదం విశేషాలు సమాహారం ఈ ఎక్స్పో అనడం ఎంత మాత్రం అతిశయోక్తి కాదు. ఎంతో ఆసక్తితో



పరుగులు పెట్టి టికెట్ కౌంటర్ కు వెళ్లిన వాళ్లు తిరిగి బయటికి వచ్చేటప్పుడు కావలసినంత ఆనందాన్ని గుండెల్లో పదులుపరుచుకుని బయటికి వెళ్లడం మనం గమనించవచ్చు ఈ వేసవి సెలవులను విద్యార్థులకు విజ్ఞానం కలిగించే రీతిలో అందుబాటులో నగరంలో గత 20 రోజులుగా నడుస్తున్న ఈ ఎగ్జిబిషన్ సుమారు జూన్ చివరి వరకు అందుబాటులో ఉండడం నగర వాస్తులకు మంచి అవకాశంగా భావించవచ్చు..

## జెఎన్టియూలో జీవ శాస్త్ర పరిశోధనల్లో కృత్రిమ మేధస్సు..

### అంశంపై జాతీయసదస్సు

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి

జె ఎన్ టి యూ విశ్వవిద్యాలయం, బయోజక్నాలజీ విభాగంలో "జీవశాస్త్ర పరిశోధనల్లో కృత్రిమ మేధస్సు" అంశంపై గురువారం జాతీయసదస్సును నిర్వహించారు. ఈ జాతీయ సదస్సు ప్రొ. వెంకటరామరెడ్డి పదవీ విరమణను పురస్కరించుకుని నిర్వహించడం జరిగింది. ఈ జాతీయ సదస్సును జేఎన్టీయూ బిక్స్ డైరెక్టరు (ప్రొ. వెంకటేశ్వర రెడ్డి కన్వీనర్ గా, డా. సైదానాయక్, డిప్యూటి డైరెక్టరీ కోకన్వీనరీగా వ్యవహిరించారు. ఈ సదస్సుకు, జె ఎన్ టి యూ రెక్టార్. ప్రొ. విజయ్ కుమార్ రెడ్డి, రిజిస్టార్ ప్రొ. వెంకటేశ్వరరావు, ఇంజనీరింగ్ కాలేజ్ ప్రిన్సిపల్ ప్రొ. వెంకట నరసింహా రెడ్డి ముఖ్య అతిథులుగా విచ్చేశారు. ముఖ్యంగా సదస్సును ఉద్దేశించి వక్తలు వీ వెంకటేశ్వర్లు జంపాల, డా... పెరుగుశ్యామ్, ప్రొ. కరుణలు ప్రసంగించారు. విద్యార్థులు (పీజీ ), పరిశోధక విద్యార్థులు జీవశాస్ర పరిశోధనల్లో కృతిమ మీధస్సును ఉపయోగించి నూతన



ఆవిషరరణలు దిశగా అడుగులు వేయాలని రాబోయో కాలంలో వచ్చే నూతన అవకాశాలను అందిపుచ్చుకోవాలని తెలియ జేశారు.జేఎన్టీయూ హైదరాబాద్ వక్తలు ప్రసంగిస్తూ కుత్రిమ మేధస్సు యొక్క ఆవశ్యకతను విద్యార్థులు ఆకళింపు చేసుకొని ముందుకెళ్ళాలని తెలియ జేశారు. ప్రొ. వెంకటరామిరెడ్డి పదవీవిరమణాను పురస్కరించుకొని ఆయన మృదుస్వభావి. అందరికీ అందుబాటులో ఉండే వ్యక్తి మరియు ఉత్తమ ఉపాధ్యాయుడు అని వక్తలు కొనియాడారు. ఈ సదస్సుకు వివిధ కళాశాలలనుంచి విద్యార్థులు ఫార్మా బయోటెక్ పరిశ్రమల నుంచి పరిశోధకులు హాజరు అయ్యారని సదస్సు నిర్వాహకులు తెలియ జేశారు .

TIMES OF VARTHA (31-05-24)ff_times of varha main (13-2).qxd 5/31/2024 5:34 AM Page 6



## ఘనంగా బీజేపీ స్టేట్ సోషల్ మీడియా కన్వీనర్ అక్కినపల్లి సాయి పుట్టినరోజు వేడుకలు

### శుభాకాంక్షలు తెలియజేసిన వద్దేపల్లి రాజేశ్వర్ రావు



**టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి**

మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా భారతీయ జనతా పార్టీ స్టేట్ సోషల్ మీడియా కన్వీనర్ అక్కినపల్లి సాయి పుట్టినరోజు సందర్భంగా వివేకానందనగర్ కాలనీలోని వద్దేపల్లి రాజేశ్వర్ రావు నివాసంలో తెలంగాణ బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వద్దేపల్లి రాజేశ్వర్ రావు ని మర్యాదపూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా శాలువాతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో నరేందర్ రెడ్డి, గోపాల్ రావు, శంకర్ రెడ్డి, పీ దుర్గాప్రసాద్ రావు, బుల్లెట్ శీను, సాయి, ఫణీంద్ర, విక్కీ తదితరులు పాల్గొన్నారు...

## దోపిడి లేని సమాజం వైపు ప్రయాణమే సిఐటియు లక్ష్యం

**టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-**



కార్మికులను చైతన్యం చేస్తూ, దోపిడీ లేపి సమాజం వైపు వారిని పయనించేలా చేయడమే సిఐటియు లక్ష్యమని సిఐటియు జిల్లా మాజీ కార్యదర్శి సంకె రవి, సింగరేణి కాంట్రాక్ట్ కార్మిక సంఘం (సిఐటియు) రాష్ట్ర అధ్యక్షుడు దూలం శ్రీనివాస్ లు తెలిపారు.సిఐటియు ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని, కాంట్రాక్ట్ కార్మిక సంఘం ఆధ్వర్యంలో జిల్లాలోని శ్రీరాంపూర్ యూనియన్ కార్యాలయంలో యూని యన్ డివిజన్ కార్యదర్శి గట్టు మహేందర్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఆవిర్భావ వేడుకలకు వారు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ముందుగా యూనియన్ పతాకాన్ని ఆవి ష్కరించారు. అనంతరం నిర్వహించిన సమావేశంలో సంకె రవి, దూలం శ్రీనివాస్ లు మాట్లాడుతూ, ఎన్ని ఆటంకాలు, ఎదురు దెబ్బలు వచ్చిన, దేశ కార్మిక వర్గం కోసం నిజాయితీగా సిఐటియు నిలబడి పనిచేస్తుందని తెలిపారు. అనేక పోరాటాలతో కార్మికులు తమ హక్కులను కాపాడుకోవడం జరుగుతుందని, కార్మిక వర్గాన్ని ఐక్యం చేస్తూ గత 54 సంవత్సరాలుగా దోపిడి పాలకుల విధానాలపై సిఐటియు పోరాటం చేస్తుందని స్పష్టం చేశారు. నేటి పాలకులు కార్మిక హక్కులను కాలురాస్తూ, ప్రైవేట్ కార్పొరేట్ సంస్థల అధిపతులకు కార్మిక వర్గాన్ని, వారి శ్రమను కారు చౌకగా దోచుకోవడం కోసం చట్టాలు తీసుకు వస్తున్నారని ఆరోపించారు. రాబోయే కాలంలో బలమైన ఉద్యమాలు నిర్మించాల్సిన అవసరం ఎంతైనా ఉందని, కార్మిక వర్గం తమ హక్కుల పరిరక్షణ కోసం, భవిష్యత్తులో మరిన్ని పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో యూని యన్ నాయకులు సంపత్, రమేష్, సమ్మయ్య, సన్నీ, నాగరాజు, అంకూస్, రంజిత్, సాయి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఎనగందుల సతీష్ జన్మదిన వేడుకలు

### నిరుపేదలకు ఆహారం పంపిణీ




**టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-**

మండలంలోని చిర్రకుంట గ్రామానికి చెందిన గ్రామ మాజీ ఉపసర్పంచ్ ఎనగందల సత్య నారాయణ జన్మదిన వేడుకలు ఆయన మిత్రులు,అనుచరులు ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా గురువారం మండలంలోని పలు ప్రాంతాలలో,పట్టణంలోని చెంచు కాలనీలో ఫర్ ద పీపుల్స్ ఆర్గనైజేషన్ సభ్యులు నిరుపేదలకు ఆహార ప్యాకెట్లు, జిల్లాలోని నస్పూర్ సిసిసి లోని రెడ్ క్రాస్ సొసైటీ ఆనంద నిలయంలోని వృద్ధులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,సంఘ సేవకుడు,సామాజికవేత్త అయిన ఎనగందుల సత్య నారా యణ గత కొన్ని సంవత్సరాలుగా తన జన్మదినం సందర్భంగా పేద ప్రజలకు ఏదో ఒక రకంగా ఆర్థిక సహాయాన్ని,పలు సేవలను తెలిపారు.సత్య నారాయణకు జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతూ,రాబోయే రోజుల్లో నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో జీవించాలని, అతని సేవలు మరింత విస్తృతం కావాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో బచ్చలిప్రవీణ్ కుమార్,ఆకుల అంజి,జనార్ధన్,మనోజ్,శివ,ఆది,కుర్రె శ్రీనివాస్,సంతోష్ పాల్గొన్నారు.

## అయ్యా మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రి కేటీఆర్ మీ ప్రభుత్వంలో మీరు చేసిన ఘనకార్యాలు గుర్తు తెచ్చుకోండి

### కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు శేరి సతీష్ రెడ్డి

**టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి**



కవితమ్మ బతుకమ్మ పాటలు ఏ ఆర్ రెహమాన్ చేత పాడిస్తే అది ఆంధ్రుడు కాదా,చిన్న జీయర్ స్వామి ట్రస్టుకు ఎకరానికి 12 కోట్ల విలువగల భూమిని 16 లక్షలకు కట్టబెట్టినారు ఆయన ఆంధ్ర ఆయన కాదా, కాళేశ్వరం ప్రాజెక్టును లక్షల కోట్ల విలువ గల కాంట్రాక్టును మేఘ కృష్ణా రెడ్డి కి అప్పగించినారు వారు ఆంధ్ర ఆయన కాదా సూచించారు.యాదగిరిగుట్ట డిజైను ఆనంద్ సాయి కి ఇచ్చినారు అప్పుడు మీకు ఆంధ్ర వాళ్ళు గుర్తుకు రాలేదా మీరు చేస్తే ఒప్పు ఇతరులు చేసే తప్పు అని ధ్వజమెత్తారు ఇలాంటి చిల్లర ట్రిక్కులు పాలిటిక్స్ రాజకీయాలు మానుకొని ఇప్పటికైనా తెలంగాణ ప్రజలకు సరైన సమాచారాలను ఇవ్వాలని గుర్తు చేశారు.హీరోయిన్ సమంత కి మన బ్రాండ్ అంబాసిడర్ చేసినారు కోట్ల రూపాయలు ఇచ్చినారు వారు ఆంధ్ర వారు కాదా, అప్పుడు రాని ఆంధ్ర ఇప్పుడెందుకు గుర్తుకొస్తుందని ప్రశ్నించారు,శారదా పీఠానికి రెండు కోట్ల విలువ గల చేసే భూమిని ఒక రూపాయి కట్టబెట్టింది మీరు వారు ఆంధ్ర కాదా తెలంగాణలో స్వామీజీలు లేరా ? కాంట్రాక్టర్లు లేరా? తెలంగాణ కు చెందిన వారు బ్రాండ్ అంబాసిడర్ పనికిరారా మరి అప్పుడు ఎందుకు ఆంధ్ర వాళ్ళకి ఇచ్చారు ఎంత రాజకీయ డ్రామాలు మానుకోవాలని హితవు పలికారు, తెలంగాణకు చెందిన గాయకుడు అందెశ్రీ పాడిన గేయానికి సంగీతం ఆస్కార్ అవార్డు కీరవాణి అందిస్తే తప్పేంటి, గీతాన్ని రాష్ట్ర గీతంగా గుర్తించకపోవడం మీకు సిగ్గుచేటు. దాన్ని రాష్ట్ర గీతంగా ప్రజాపాలనలో భాగంగా కాంగ్రెస్ పార్టీ గుర్తించి తీసుకోవడం ద్వారా ఆమోదించవలసిన విషయం దానికి గగ్గోలు పెట్టడం మీకు సిగ్గుగా లేదా అన్నారు.రాజముద్రలో అమరవీరుల స్తూపం ఉంటే తప్పేంటి అమరవీరుల త్యాగాల ఫలితమే తెలంగాణ రాష్ట్రం వచ్చింద న్నారు.మంచిని స్వాగతించాలి కానీ అడ్డగోలుగా నోరు ఉంది కదా అని మాట్లాడవద్దని అభిప్రాయం వ్యక్తం చేశారు.

## భూమి కబ్జా కై దౌర్జన్యం

**టైమ్స్ ఆఫ్ వార్త - మోతె**



కోదాడ మోతె అమాయక రైతుల భూమిని కబ్జా చేయాలని దౌర్జన్యం చేస్తూ జెసిబిలతో చెట్లు తొలగించి రైతుల పై చేయి చేసుకున్న సంఘటన గురువారం చోటు చేసుకుంది. బాధితులు తెలిపిన వివరాల ప్రకారం మోతె మండలం నేరడ వాయి గ్రామానికి చెందిన ధారమల్ల గురువయ్య నానయ్యలకు చెంది సర్వే నంబర్ 229 గల భూమిలో సుమారు ఒక ఎకరం ఐదు కుంటలు ఉండగా గ్రామం లోని కొందరు ఈ సర్వే నంబర్ లో ఎలాంటి భూమి లేదని గత మూడు తరాలుగా వారసత్వంగా వస్తున్న భూమికి వారసులు గా ఉన్న మేము ప్రస్తుతం భూమిని సాగు చేసుకుంటున్నామని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన పట్టా పాస్ బుక్ ఉన్నప్పటికీ మాపై దౌర్జన్యం చేయడం ఏమిటని ప్రశ్నించారు. కొందరు అవగాహన లేక మాపై దౌర్జన్యానికి పాల్పడుతున్నారని వాపోతూ తెలిపారు. కత్తులు గోడ్డండ్లు గడ్డ పారలు కర్రలతో దాడి చేయాలని రావడం తో భయపడి వెంటనే 100 కు ఫోన్ చేయడం తో చేయి చేసుకొని సెల్ పగల గొట్టారని బాధితులు వాపోయారు. మాకు ప్రాణ హాని ఉన్నదని అధికారులు స్పందించి మాకు న్యాయం చేయాలని కోరారు.

## ధాన్యం కొనుగోలులో అలసత్వం వద్దు

### జిల్లా అదనపు కలెక్టర్ వేంకటేశ్వర్లు

**టైమ్స్ ఆఫ్ వార్త మెదక్ జిల్లా ప్రతినిధి బైండ్ల లక్ష్మణ్**



స్థానిక శంకరంపెట్ (ఎ) మండలం లోని విరోజ్ పల్లీ ,జూకల్ గ్రామాల్లో ఏర్పాటు చేసిన పీసీసీ, ఐ కె పి కేంద్రాలను క్షేత్రస్థాయిలో తనిఖీ చేశారు.ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు ప్రక్రియ చివరి దశలో ఉందని, ధాన్యం కొనుగోలు ప్రక్రియలో సిబ్బంది అలసత్వం చేయొద్దని, సరైన తేమను నమోదు చేయాలని, ధాన్యం కొనుగోలను రికార్డులలో నమోదు చేసి ఆన్లైన్ చేయాలని అన్నారు. శంకరంపేట(ఏ ) ఉన్న రైస్ మిల్ ను ఆకస్మికంగా తనిఖీ చేసి లారీల అన్లోడింగ్ పై అగ్రహం వ్యక్తం చేశారు. లారీలలో అన్లోడింగ్ ప్రక్రియ తరితగతిన పూర్తి చేసి లారీలను త్వరగా ధాన్యం కేంద్రాల వద్దకు పంపించాలని సిబ్బందిపై అగ్రహం వ్యక్తం చేశారు. ధాన్యం కొనుగోలులో సిబ్బంది అలసత్వం చేయవద్దని , ధాన్యం సేకరణ లో త్వరగా ఎగుమతులు చేసి రైతులకు న్యాయం చేయాలని సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో అధికారులు, సిబ్బంది ,తదితరులు పాల్గొన్నారు.

## విరిగిన చెట్ల కొమ్మలు తొలగించడానికి ప్రత్యేక వాహనాన్ని ఏర్పాటు చేయాలి

### కార్పొరేటర్ కళ్లెం

**టైమ్స్ ఆఫ్ వార్త - ఎల్బీనగర్ ప్రతి నిధి:**

ఇటీవల వీచిన భారీ ఈదురు గాలులు వర్షాలకు ఎక్కడపడితే అక్కడ చెట్ల కొమ్మలు విరిగి పడడం జరిగిందని దీంతో ప్రజలకు ఇబ్బందులు ఎదురవుతు న్నాయని సమస్య పరిష్కారానికి రెండు మూడు రోజులపాటు ప్రత్యేక వాహనాన్ని ఏర్పాటు చేసి విరిగిపడ్డ చెట్ల కొమ్మలను ఇక్కడనుండి తరలించాలని హయత్ నగర్ డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి శానిటేషన్ అధికారులకు సూచించారు. డివిజన్ పరిధిలోని హయత్ నగర్ పాత గ్రామం,సాయి నగర్ కాలనీలో గురువారం శానిటేషన్ అధికారి డిఈ లావణ్యతో కలసి పర్యటించారు. కార్యక్రమంలో శాని టేషన్ జవాన్ లక్ష్మయ్య, సూపర్వైజర్స్ నగేష్, మల్లేష్ కాలనీవాసులు పాల్గొన్నారు.




## ముగిసిన వేసవి అథ్లెటిక్స్ వాలీబాల్ క్రీడాశిక్షణ శిబిరాలు

**టైమ్స్ఆఫ్ వార్త-ఉమ్మడి వరంగల్ జిల్లా:**



జిల్లా కలెక్టర్, చైర్ పర్సన్ వరంగల్ జిల్లా, జిల్లా యువజన%డ% క్రీడల అధికారిని వరంగల్ జిల్లా టీవీఎల్ సత్యవాణి ఆదేశాల మేరకు మే 1వ తేదీ నుండి గత నెల రోజులుగా అశోక్ నగర్, అయోధ్య నగర్ గ్రామాలలో కొనసాగిన అథ్లెటిక్స్, వాలీబాల్ క్రీడల శిక్షణ శిబిరం ముగింపు కార్యక్రమం గురువారం అశోక్ నగర్ గ్రామంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెలంగాణ రాష్ట్ర కబడ్డీ అసోసియేషన్ రూల్స్ %డ% రెగ్యులేషన్స్ కమిటీ కన్వీనర్ ప్రొఫెసర్ ఇన్ ఫిజికల్ ఎడ్యుకేషన్ ఎస్సార్ యూనివర్సిటీ వరంగల్ జిల్లా టార్గెట్ బాల్ అసోసియేషన్ చైర్మన్, వరంగల్ జిల్లా కబడ్డీ అసోసియేషన్ ఉపాధ్యక్షులు, డాక్టర్ పుల్లూరి శ్రీనివాస్ గౌడ్ పాల్గొన్నారు. అతిథులుగా వరంగల్ జిల్లా వ్యాయామ విద్య ఉపాధ్యాయ సంఘం మాజీ ప్రధాన కార్యదర్శి, నర్సంపేట డివిజన్ వ్యాయామ విద్య ఉపాధ్యాయ సంఘం గౌరవ అధ్యక్షులు గూడెపు బిక్షపతి, నర్సంపేట డివిజన్ వ్యాయామ విద్య ఉపాధ్యాయ సంఘం అధ్యక్షులు సోనబోయిన సారంగపాణి, వరంగల్ జిల్లా వాలీబాల్ అసోసియేషన్ సహాయ కార్యదర్శి బానోతు దేవిలాల్, వరంగల్ జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ సహాయ కార్యదర్శి ఈసాల లక్ష్మయ్య పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ పుల్లూరి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ.... నర్సంపేట ప్రాంతంలోని క్రీడాకారులను క్రీడలను అభివృద్ధి చేయడం కొరకు అశోక్ నగర్ గ్రామంలో వేసవి అథ్లెటిక్స్, వాలీబాల్ క్రీడా శిక్షణ శిబిరాలను కేటాయించిన జిల్లా యువజన%డ%క్రీడల అధికారిని సత్యవాణికి కృతజ్ఞతలు తెలియజేశారు. నర్సంపేట ప్రాంతంలోని క్రీడాకారుల అభివృద్ధికి ఎల్లవేళలా సహాయ సహకారాలు అందిస్తామని, క్రీడాకారులకు అండగా ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ వ్యాయామ ఉపాధ్యాయులు చుంచ కొమ్మాలు, గొగ్గలి వెంకన్న, గుగులోతు బిక్షపతి, స్టేడియం కబడ్డీ కోచ్ యాట రవికుమార్, సీనియర్ కబడ్డీ క్రీడాకారుడు ఇర్ప వీరస్వామి, వరంగల్ జిల్లా టార్గెట్ బాల్ అసోసియేషన్ సహాయ కార్యదర్శి దొడ్డ కిరణ్, వరంగల్ జిల్లా టార్గెట్ బాల్ అసోసియేషన్ సలహాదారులు కొత్త మల్లయ్య గౌడ్, భయ్యా భాస్కర్, వాలీబాల్ క్యాంప్ ఇంచార్జ్ వజ్జ రాజేష్, అథ్లెటిక్స్ క్యాంప్ ఇంచార్జ్ ఉరుసుల శేఖర్, దాదాపు 70 మంది క్రీడాకారులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే కేఆర్ నాగరాజుపై చేసిన అనుచిత వ్యాఖ్యలను ఖండిస్తున్నాం

### ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ మాయలో బహుజన సమాజం మగ్గొద్దు

### కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఐత ప్రవీణ్ కుమార్

**టైమ్స్ఆఫ్ వార్త-వరంగల్:**



వర్ధన్నపేట ఎమ్మెల్యే కే.ఆర్. నాగరాజుపై స్వేరోస్ స్టూడెంట్ యూనియన్ నాయకులు అనుచిత వ్యాఖ్యలు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని, స్వేరోస్ నాయ కులు అనుచిత వ్యాఖ్యలు చేయడం మానుకోవాలని కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఐత ప్రవీణ్ కుమార్ సూచించారు. గురువారం వర్ధన్నపేట మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఐత ప్రవీణ్ మాట్లాడుతూ.. బహుజన నినాదంతో సబ్బండ వర్గాలను మోసం చేసి దొర కాళ్ల దగ్గర భాంచన్ గిరి చేస్తున్న ఆర్.ఎస్. ప్రవీణ్ కుమార్ స్వేరో పేరుతో బహుజనులను మోసం చేశారని ఆరోపించారు. ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ పదవిలో ఉన్నప్పుడు చేసిన అవినీతి అక్రమాలు బయటపడతాయనే భయంతో ముందస్తుగా పదవికి రాజీనామా చేసి రాజకీయాల్లోకి వచ్చారని ఆరోపించారు. తన రాజకీయ స్వార్థం కోసం బహుజన సమాజాన్ని వాడుకున్నది నిజం కాదా..? అని ప్రశ్నించారు. ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ మాయలో బహుజన సమాజం మగ్గవద్దని సూచించారు.

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
శుక్రవారం,
31-05-2023


## 2024 విద్య సంవత్సరానికై రంగారెడ్డి జిల్లా కలెక్టరేట్‌లో సన్మాన సభ

టైమ్స్ ఆఫ్ వార్త - శంకర్‌పల్లి:



రంగారెడ్డి జిల్లా కలెక్టర్ శశాంక అధ్యక్షతన 2024 విద్య సంవత్సరానికి 10/10 జిపిఏను సాధించిన విద్యార్థులకు పాఠశాలల ప్రధాన ఉపాధ్యాయులకు సన్మానిచడం జరిగింది. శంకర్ పల్లి మండలం నుండి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల టంగుటూరు లో 100 శాతం రిజల్ట్స్ ను సాధించినదుకు గాను పాఠశాల ప్రధాన ఉపాధ్యాయురాలైన ఉషారాణిని సన్మానం చేశారు. అలాగే చేవెళ్ల మండలంలో ఉన్న తెలంగాణ ఆదర్శ పాఠశాలలో ఇద్దరు అమ్మాయిలు సాయి మనోజ్ఞ, జోష్ణ 10/10జి పి ఎ ను సాధించినందుకు విద్యార్థిలను పాఠశాల ప్రధాన ఉపాధయులైన తెలిన ను సన్మానించారు. వీరితో పాటు రెండు మండలాలకు ఒకే ఒక మండల విద్యాధికారి అయిన సయ్యద్ అక్బర్ ని కూడా జిల్లా కలెక్టర్ మరియు అదనపు కలెక్టర్ గార్లు సన్మానించారు. వచ్చే విద్య సంవత్సరములో ఎక్కువ మంది విద్యార్థులు 10/10జి పి ఎ ను సాధించే విధంగా మండల విద్యాధికారి అజమాయిషీ చెయ్యాలని చూయించారు.

## వర్ధమనుకోటలో అంగరంగ వైభవంగా వీరబ్రహ్మేంద్రస్వామి-గోవిందమ్మ కళ్యాణం

టైమ్స్ ఆఫ్ వార్త - నాగారం



నాగారం మండల పరిధిలోని వర్ధమానుకోట గ్రామంలో శ్రీ మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి 29వ వార్షిక ఉత్సవాలలో భాగంగా చివరి రోజు వీరబ్రహ్మేంద్ర స్వామి గోవిందమ్మల కళ్యాణ వేడుకల్లో అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన శ్రీ శ్రీ శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి 8 వ తరం ముని మనుమడు వెంకటాద్రి స్వామి. మేడోజు ముత్తాచారి జ్ఞాపకార్థం వారి కుమారుడు 13 లక్షల వ్యయంతో నిర్మించిన ఆర్చినీ దేవాయ శాఖ ఆధ్వర్యంలో 50 లక్షల వ్యయంతో నిర్మించిన కళ్యాణ మండపము ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ ప్రజలందరూ సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలన్నారు. గ్రామస్తులు దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో ఆయనను శాలువాతో పూలమాలతో సత్కరించారు. గ్రామంలోని 1000 మందికి అన్నదాన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఆకుల బుచ్చిబాబు , దేవాలయ కమిటీ చైర్మన్ మేడోజో పోతులూర ఆచారి, ప్రధాన కార్యదర్శి మేడోజు రామ బ్రహ్మాచారి, ఉపాధ్యక్షులు బొల్లు వీరయ్య నాయుడు, ఆకుల వెంకటయ్య గౌడ్, కోశాధికారి ఆకుల శ్రీనివాస్ గౌడ్, సహాయ కార్యదర్శిలు మేడోజు ఆంజనేయులు చారి, బానోజు పోతులూర ఆచారి ,ఆర్గనైజర్ మామిడి సత్యనారాయణ, భక్తులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## అధిక వడ్డీ పేరుతో 200కోట్లు వసూలు



టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

అధిక వడ్డీ ఇస్తామని చెప్పి పలువురి వద్ద నుంచి కోట్లాది రూపాయలు వసూలు చేసి పరారైన ప్రియాంక ఫైనాన్స్ సంస్థకు చెందిన ముగ్గురు నిందితులను సిసిఎస్ హైదరాబాద్ పోలీసులు గురువారం అరెస్టు చేశారు. పోలీసుల కథనం ప్రకారం%ౌ%.తెలంగాణ స్టేట్ కో ఆపరేటివ్ అపెక్స్ బ్యాంక్‌లో జిఎంగా పనిచేసిన నిమ్మగడ్డ వాణిబాల భర్త మేక నేతాజీ, కుమారుడు మేక శ్రీహర్ష ప్రియాంక ఫైనాన్స్ అండ్ చిట్స్ పేర్పాటు చేశారు. వాణిదేవి పనిచేస్తున్న బ్యాంక్ సమీపంలోని అబిడ్స్, తిలక్‌రోడ్డులోని రెడ్డి హాస్టల్ షాపింగ్ మాల్‌లో ఏర్పాటు చేశారు. కో ఆపరేటివ్ బ్యాంక్‌లో పనిచేస్తున్న వారికి వాణిదేవి తన భర్త నిర్వహిస్తున్న ప్రియాంక ఫైనాన్స్‌లో డిపాజిట్ చేస్తే 24శాతం వడ్డీ ఇస్తామని చెప్పింది. దీంతో అధిక వడ్డీ వస్తుందని భావించిన కో ఆపరేటివ్ బ్యాంక్ ఉద్యోగులు 140మంది రూ.26కోట్లు డిపాజిట్ చేశారు. అలాగే బయటి వ్యక్తులు డిపాజిట్ చేసే విధంగా వాణిదేవి చూశారు. దాదాపుగా 532మంది రూ.200 కోట్ల వరకు ప్రియాంక చిట్స్ అండ్ ఫైనాన్స్‌లో డబ్బులు డిపాజిట్ చేశారు. కొద్ది రోజుల వరకు నెల నెల వడ్డీ ఇస్తున్న నిందితులు జనవరి నుంచి వడ్డీ ఇవ్వడం మానేశారు. డిపాజిటర్లు డబ్బుల కోసం ఒత్తిడి తేవడంతో సంస్థను మూసివేసి కుంటుంబ ం మొత్తం పరారయ్యారు. కేసు నమోదు చేసుకున్న సిసిఎస్ పోలీసులు దర్యాప్తు చేసి నిందితులను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. డిసిపి ఎన్, స్వేత పర్యవేక్షణలో ఎసిపి కెఎం కిరణ్‌కుమార్ కేసు దర్యాప్తు చేసి నిందితులను అరెస్టు చేశారు.

# పొగాకు పరిశ్రమ జోక్యం నుండి పిల్లలను రక్షించాలి

### జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిని డాక్టర్ కళావతి బాయి

టైమ్స్ ఆఫ్ వార్త - మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి




ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవం డబ్ల్యూ ఎన్ టి డి ని ప్రతి సంవత్సరం మే 31న జరుపుకుంటామని, ప్రపంచ ఆరోగ్య సంస్థ యొక్క ముఖ్య ఉద్దేశ్యం పొగాకు వాడకం వల్ల కలిగే ప్రమాదాల గురించి ప్రజలలో అవగాహన కల్పించడం, పొగాకు నియంత్రణ విధానము లో మార్పుల చేయడం కోసం మరియు పొగాకు నియంత్రణను ప్రోత్సహించడం లక్ష్యంగా పెట్టుకొని ఆరోగ్యం మరియు ఆరోగ్యకరమైన జీవనం మరియు భవిష్యత్తు తరాలను రక్షించడానికి దోహదం చేయాలనే ఉద్దేశంతో ప్రపంచ ఆరోగ్య సంస్థ యొక్క సభ్య దేశాలు 1987లో ప్రపంచ పొగాకు నిరోధక దినోత్సవాన్ని ఏర్పాటు చేశాయని పేర్కొన్నారు. ఒక దేశం యొక్క పొగాకుకు సంబంధించిన ప్రస్తుత మరియు భవిష్యత్తు స్థితిని చర్చించడానికి కూడా ఈ రోజు ఒక ప్రత్యేకతగా ఉపయోగించబడుతుంది. ఉదాహరణకు పొగాకు వినియోగంలో భారతదేశం 275 మిలియన్ల పొగాకు వినియోగదారులతో ప్రపంచంలో అత్యధిక స్థాయిలో ఉంది అని దేశంలో విస్తృతంగా వ్యాపిస్తున్న వ్యసనాన్ని అరికట్టేందుకు భారత ప్రభుత్వం ధూమపాన విరమణ హెల్ప్‌లైన్‌ను కూడా ప్రారంభించింది అని తెలిపారు. పొగాకు వినియోగించడం వలన మరణాలకు ప్రధాన కారణమని దాని వినియోగదారులలో సగం మందిని అకాలంగా చంపేస్తుందని, కాని అసంక్రమిత వ్యాధులైన హృదయ సంబంధ వ్యాధులు, క్యాన్సర్, దీర్ఘకాలిక శ్వాసకోశ వ్యాధులు, మధుమేహం మరియు ఇతరములు 30 ఏళ్లు అంతకంటే ఎక్కువ వయస్సు ఉన్న పెద్దలలో మొత్తం ఎన్‌సిడిల మరణాలలో 14% పొగాకు కారణంగా ఉంటున్నాయి. ఈ దృష్ట్యా ప్రతి సంవత్సరం మే 31వ తేదీని ప్రపంచవ్యాప్తంగా ప్రపంచ పొగాకు వ్యతిరేకదినంగా పాటిస్తున్నారు. ఈ సంవత్సరం ప్రపంచ పొగాకు నిరోధక దినోత్సవం థీమ్ "పొగాకు పరిశ్రమ జోక్యం నుండి పిల్లలను రక్షించడం". అని తెలిపారు. పొగాకును ఉపయోగించడం వలన ప్రపంచవ్యాప్తంగా దాని వినియోగదారులలో సగం మందిని చంపుతుంది, దీని ఫలితంగా ప్రతి సంవత్సరం 8 మిలియన్లకు పైగా మరణాలు సంభవిస్తున్నాయి. 7 మిలియన్లకు పైగా మరణాలు నేరుగా పొగాకు వాడకం వల్ల సంభవిస్తున్నాయి. దాదాపు 1.2 మిలియన్ మరణాలు ధూమపానం చేయనివారు సెకండ్ హ్యాండ్ పొగకు గురికావడం వల్ల సంభవిస్తాయి. 80% పొగాకు వినియోగదారులు తక్కువ మధ్య-ఆదాయ దేశాలలో నివసిస్తున్నారు, ఇక్కడ పొగాకు సంబంధిత అనారోగ్యం, మరణాల భారం ఎక్కువగా ఉంటుంది. అన్ని రకాల పొగాకులు ఆరోగ్యానికి హానికర, సిగరెట్, ధూమపానం అనేది ప్రపంచవ్యాప్తంగా పొగాకు వాడకం యొక్క అత్యంత సాధారణ రూపం, అయితే వాటర్ పైప్ పొగాకు మరియు పొగలేని పొగాకు వంటి ఇతర ఉత్పత్తులు కూడా ఆరోగ్య ప్రమాదాలకు దోహదం చేస్తాయి. ఈ నేపథ్యంలో జిల్లాలో ఈ క్రింది కార్యకలాపాలు నిర్వహించడానికి ప్రణాళిక చేసి జిల్లా లోని అన్నీ ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారులను ఆదేశించడం జరిగినది. జిల్లాలో సమన్వయ సమావేశాల నిర్వహణ, అవగాహన కార్యక్రమాలు చేపట్టడం. పోలీసు శాఖతో సమన్వయంతో **COTPA**, (సిగరెట్ అండ్ అదర్ టోబాకో ప్రాడక్ట్ ఆక్ట్ ) 2003 అమలు కోసం ప్రత్యేక డ్రైవ్‌లు చేపట్టడం , సెక్షన్ 4 (బహిరంగ ప్రదేశాలలో ధూమపాన నిషేధం) మరియు సెక్షన్ 6 (విద్యా సంస్థ నుండి 100 గజాలలోపు అమ్మకాలను నిషేధించడం %ҩ% పొగాకు ఉత్పత్తులను అమ్మడం నిషేధం) 18 సంవత్సరాల కంటే తక్కువ వయస్సు ఉన్న వ్యక్తులు మరియు చట్టం యొక్క సెక్షన్ 7 (చట్టబద్ధమైన చిత్ర హెచ్చరికలు లేకుండా పొగాకు ఉత్పత్తుల అమ్మకాలపై నిషేధం) చేయడం. పొగాకు ఉత్పత్తులపై హెచ్చరికలు పొగాకు వాడకం వల్ల కలిగే నష్టాల గురించిన అవగాహనను గణనీయంగా పెంచుతాయి. పొగాకు మహమ్మారిని సమర్థవంతంగా పర్యవేక్షించడానికి మరియు పాలసీ అమలును తెలియజేయడానికి నిఘా చాలా కీలకం. పొగాకు పైన పన్నులు వేయడం అనేది అభినందనీయమైనది వాటి అమలు ప్రపంచ వ్యాప్తంగా మారుతూ ఉంటుంది. ఆరోగ్య విద్యా కార్యక్రమాలు, ప్రచారాలు మరియు కమ్యూనిటీ ఔట్రీచ్ ద్వారా పొగాకు వాడకం వల్ల కలిగే ఆరోగ్య ప్రమాదాలను గురించి సమాచారాన్ని ప్రజాలలోకి విరివిగా తీసుకెళ్లవలిసిన ఆవశ్యకత చాలావుంది పొగాకు ఉత్పత్తులను మానివేయాలనుకునే పొగాకు వినియోగదారులకు కౌన్సెలింగ్, హెల్ప్ లైన్‌లు, అవగాహన కార్యక్రమములు నిర్వహించాలి. అవగాహన పెంచడానికి, పొగాకు రహిత జీవనశైలిని ప్రోత్సహించడానికి పాఠశాలలు, కార్యాలయాలు మరియు కమ్యూనిటీ సంస్థలతో కలిసి పని చేయాలి. పొగాకు రహిత భవిష్యత్తును సృష్టించడంలో ప్రతి ఒక్కరిని భాగస్వామ్యులను చేయాలన్నారు.

# బియ్యం లారీ బోల్తా

### పిడిఎస్ రైస్ అంటూ పలువురు అనుమానం

### సంఘటన స్థలాన్ని పరిశీలించిన మండల తాసిల్దార్ పున్నం చందర్

### రెవిన్యూ ఇన్స్పెక్టర్ లక్ష్మణ్

### మధిర క్రాస్ రోడ్డు వద్ద ఘటన

టైమ్స్ ఆఫ్ వార్త - బోనకల్





సూర్యాపేట నుంచి మధిర పట్టణంలోని ప్రముఖ షాప్ లకు రీ సైకిలింగ్ చేసిన పిడిఎస్ బియ్యాన్ని డీసీఎం ద్వారా తరలిస్తున్న వాహనం అతి వేగంతో వెళ్లడంతో అదుపు తప్పి మధిర క్రాస్ రోడ్ వద్ద గురువారం బియ్యం లోడ్ తో వెళ్తున్న డీసీఎం వ్యాన్ పల్టీ కొట్టింది.ఈ బియ్యం లోడ్ పీడీఎస్ రైస్ ను రీ సైక్లింగ్ చేసి తరలిస్తున్నట్లు పలువురు అనుమానం వ్యక్తం చేస్తున్నట్లు సమాచారం. స్థానికుల సమాచారం మేరకు తాసిల్దార్ పున్నం చందర్, రెవెన్యూ ఇన్స్పెక్టర్ జి లక్ష్మణ్, రెవెన్యూ సిబ్బందితో కలిసి బియ్యం లోడ్ పడిపోయిన ఘటన స్థలాన్ని చేరుకొని బియ్యాన్ని పరిశీలించిన తహాశీల్దార్ పిడిఎస్ బియ్యం రీసైక్లింగ్ చేసి తరలిస్తున్నట్లు అనుమానం వ్యక్తం చేస్తూ,పరిశీలన నిమిత్తం బియ్యాన్ని మధిర సివిల్ సప్లై గౌడన్ కు తరలింపు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది రెవెన్యూ సిబ్బంది తదితరులు ఉన్నారు.

# 57 లోక్‌సభ స్థానాలకు జూన్ 1న పోలింగ్

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :






ఏడవ, చివరి దశ లోక్‌సభ ఎన్నికలకు సంబంధించిన ప్రచార పర్వం గురువారం సాయంత్రం పరిసమాప్తమైంది. ఏడు రాష్ట్రాలు, కేంద్ర పాలిత చండీగఢ్‌లోని 57 లోక్‌సభ స్థానాలకు జూన్ 1వ తేదీన పోలింగ్ జరగనున్నది. పంజాబ్‌లోని మొత్తం 13 స్థానాలు, హిమాచల్ ప్రదేశ్‌లోని 4 స్థానాలు, ఉత్తర్ ప్రదేశ్‌లోని 13 స్థానాలు, పశ్చిమ బెంగాల్‌లోని 9 స్థానాలు, బీహార్‌లోని 8 స్థానాలు, ఒడిశాలోని 6 స్థానాలు, జార[illegible]ండ్‌లోని 3 స్థానాలతోపాటు చండీగఢ్‌లోని స్థానానికి పోలింగ్ జరగనున్నది. ప్రధాని నరేంద్ర మోడీ వరుసగా మూడవ పర్యాయం పోటీ చేస్తున్న ఉత్తర్ ప్రదేశ్‌లోని వారణాసి స్థానంలో కూడా జూన్ 1న పోలింగ్ జరగనున్నది. 28 రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలలోని 486 సీట్లకు ఇప్పటికే ఓటింగ్ పూర్తయింది. మొదటి దశలో 66.14 శాతం, రెండవ దశలో 66.71 శాతం, మూడవ దశలో 65.68 శాతం, నాలుగవ దశలో 69.16 శాతం, ఐదవ దశలో 62.2 శాతం, ఆరవ దశలో 63.36 శాతం ఓటింగ్ నమోదైంది. జూన్ 4న ఓట్ల లెక్కింపు జరగనున్నది. ప్రధాని నరేంద్ర మోడీ సారథ్యంలో బిజెపి నాయకులు తమ ఎన్నికల ప్రచారంలో కాంగ్రెస్ పార్టీ, ఇండియా కూటమి నాయకులను అవినీతిపరులుగా, హిందూ వ్యతిరేకులుగా, ప్రజాధనాన్ని లూటీ చేసినవారుగా, వారసత్వ రాజకీయాలకు, బుజ్జగింపు రాజకీయాలకు పాల్పడుతున్నవారిగా ఆరోపణలు గుప్పించారు. కాగా..బిజెపిని రైతు వ్యతిరేకిగా, యువత వ్యతిరేకిగా అభివర్ణించిన ఇండియా కూటమి బిజెపి మళ్లీ అధికారంలోకి వస్తే రాజ్యాంగాన్ని మార్చివేస్తుందని ఆరోపిస్తూ తమ ప్రచారాన్ని నిర్వహించాయి. కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే ఒడిశాలో జరిగిన ఒక ఎన్నికల సభలో ప్రసంగిస్తూ ప్రధాని నరేంద్ర మోడీని 11వ అవతారంగా చిత్రీకరించడానికి బిజెపి నాయకులు ప్రయత్నిస్తున్నారని, కాని దేశ ప్రజలు దీన్ని ఆమోదించరని వ్యాఖ్యానించారు. కాగా..మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ గురువారం ప్రధాని మోడీపై తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. ప్రధాని పదవి గౌరవాన్ని మోడీ దిగజారుస్తున్నారని, విద్వేష ప్రసంగాలు చేసి ప్రధాని కార్యాలయ ప్రతిష్టను మంటగలుపుతున్నారని ఆయన ఆరోపించారు.

ఇలా ఉండగా, చివరి దశ ఎన్నికల ప్రచారం కూడా ముగిసిపోవడంతో 48 గంటలపాటు ధ్యానం చేసేందుకు ప్రధాని నరేంద్ర మోడీ గురువారం సాయంత్రం తమిళనాడులోని కన్యాకుమారి చేరుకున్నారు. అక్కడ వివాకానంద మెమోరియల్ రాక్ వద్ద ఉన్న ధ్యాన మండపంలో ప్రధాని మోడీ ధ్యానం ప్రారంభించారు. మార్చి 16న ఎన్నికల కమిషన్ లోక్‌సభ ఎన్నికల షెడ్యూల్‌ను ప్రకటించిన నాటి నుంచి ప్రధాని మోడీ ర్యాలీలు, రోడ్‌షోలతోసహా 206 ప్రచార కార్యక్రమాలలో పాల్గొన్నారు. ఇండియా కూటమిలో భాగస్వాములైనప్పటికీ ఆప్, కాంగ్రెస్ పంజాబ్‌లో విడివిడిగా పోటీ చేస్తుండడంతో రాష్ట్రంలో బహుముఖ పోటీ ఏర్పడింది. పంజాబ్‌లో ఉధృతంగా సాగిన ప్రచారంలో బిజెపి అగ్రనేతలు మోడీ నుంచి కేంద్ర మంత్రులు అమిత్ షా, రాజ్‌నాథ్ సింగ్, నిర్మలా సీతారామన్, బిజెపి అధ్యక్షుడు జెపి నడ్డాతోపాటు బిజెపి పాలిత రాష్ట్రాల ముఖ్యమంత్రులు పాల్గొన్నారు. కాంగ్రెస్ తరఫున ఖర్గేతోపాటు పార్టీ అగ్రనేతలు రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ ప్రచారానికి సారథ్యం వహించారు. ఎక్సైజ్ పాలసీ కేసులో మధ్యంతర బెయిల్‌పై విడుదలైన ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ జంజాబ్ ముఖ్యమంత్రి భగవంత్ మాన్‌తో కలసి పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం ఉధృతంగా ప్రచారం నిర్వహించారు.

చివరి దశ ప్రచారం చివరిరోజు గురువారం పంజాబ్‌లోని హోషియార్‌పూర్‌లో ప్రధాని మోడీ ప్రసంగిస్తూ కాంగ్రెస్‌పై విరుచుకుపడ్డారు. ఎమర్జెన్సీ కాలంలో ప్రజాస్వామ్యం గొంతు నులిమి, 1984 అల్లర్లలో సిక్కుల ఊచకోతకు కారణమైన కాంగ్రెస్ పార్టీ ఇప్పుడు రాజ్యాంగం గురించి ప్రవచనాలు చెబుతోదని ఆయన ఆరోపించారు. ఉత్తర్ ప్రదేశ్‌లో సాగించిన ప్రచారంలో ఇండియా కూటమి అధికారంలోకి వస్తే అయోధ్య ఆలయానికి బాబ్రీ తాళం పెడుతుందని, బిజెపి ఆరోపించగా రాజ్యాంగాన్ని పరిరక్షించడానికి తమకు ఓటు వేయాలని ప్రతిపక్ష ఇండియా కూటమి ఓటర్లను అభ్యర్థించింది. కోల్‌కతాలో మంగళవారం పార్టీ అభ్యర్థి తరఫున మోడీ ప్రచార సభ నిర్వహించగా పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ కూడా టిఎంసి అభ్యర్థుల తరఫున అనేక ప్రచార సభలు, రోడ్‌షోలు నిర్వహించారు. గురువారం నగరంలోని జాదవ్‌పూర్ ప్రాంతం నుంచి గోపాల్‌నగర్ వరకు 12 కిలోమీటర్ల దూరం వరకు సాగిన ర్యాలీలో మమతా బెనర్జీ నడిచారు. ఆమె వెంట టిఎంసి ఎంపి అభిషేక్ బెనర్జీ కూడా ఉన్నారు.

**PRINTED, PUBLISHED & OWNED BY** G.JANARDHAN REDDY, H.NO, 16-11-511/B/7,OPP : STREET KRISHINANDA MATAM, DILSUKHNAGAR, HYDERABAD-36. PRINTED AT y.v. reddy, binding works, h.no.5-20, shivani hotel line, gurga nagar, Hyderabad-36, Telangana.Editor G.JANARDHAN REDDY, RNI NO. **APTEL/2007/22828** CELL: 9948789066

TIMES OF VARTHA (31-05-24)ff_times of varha main (13-2).qxd 5/31/2024 5:34 AM Page 8



## బస్సు లోయలో పడి 21మంది మృతి



**జమ్ము:** జమ్ముకశ్మీర్లో గురువారం మధ్యాహ్నం ఘోర ప్రమాదం జరిగింది. జమ్మూపూంచ్ రహదారిపై బస్సు అదుపు తప్పి లోయలో పడిపోవడంతో 21 మంది మృతి చెందారని, 40 మంది గాయపడ్డారని అధికారులు వెల్లడించారు. " ఉత్తరప్రదేశ్ లోని హత్రాస్ నుంచి ప్రయాణికులతో బయల్దేరిన బస్సు, జమ్ము లోని అఖ్నూర్ ప్రాంతంలో ప్రమాదానికి గురైంది. జమ్మూపూంచ్ రహదారిపై అదుపు తప్పి 150 అడుగుల లోతు లోయలో పడిపోయింది" అని వెల్లడించారు. ప్రస్తుతం సహాయక చర్యలు కొనసాగుతాయని చెప్పారు. గాయపడిన వారిని అఖ్నూర్ లోని ఆస్పత్రికి తరలించినట్టు చెప్పారు. ఈ ఘటనపై రాష్ట్రపతి ద్రౌపది ముర్ము తీవ్ర విచారం వ్యక్తం చేశారు. " ఈ ఘటన తీవ్రంగా బాధించింది. మృతుల కుటుంబాలకు నా ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నాను. గాయపడినవారు త్వరగా కోలుకోవాలని ప్రార్థిస్తున్నాను " అని సామాజిక మాధ్యమాల్లో పోస్ట్ పెట్టారు.

## వాహనాల రిజిస్ట్రేషన్ టీజీగా మార్పు..

(మొదటి పేజీ తరువాయి)..




సంగీతంతో పాటు స్వరాలూ కూర్చారని తెలిపారు. తెలంగాణ పునర్నిర్మాణంలో భాగంగా తమ ప్రభుత్వం పలు కార్యక్రమాలు చేపట్టిందనీ, అందులో భాగంగానే రాష్ట్రానికి సంబంధించిన సంక్షిప్త రూపం టీఎస్ను టీజీగా మార్చినట్లు సీఎం తెలిపారు. వాహనాల రిజిస్ట్రేషన్ నెంబర్లతో పాటు అన్ని ప్రభుత్వ సంస్థలను ఈ మేరకు టీజీగా మార్పు చేశామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అధికారిక చిహ్నం, తెలంగాణ తల్లి విగ్రహాన్ని మార్చాలని నిర్ణయించామని సీఎం చెప్పారు. ఇప్పటికే రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల కళాకారుల నుంచి దాదాపు 500 నమూనాలు తమకు అందాయనీ, అవి ఇంకా చర్చల దశలోనే ఉన్నాయని పేర్కొన్నారు. తెలంగాణ తల్లి విగ్రహానికి సంబంధించి తుది నిర్ణయమేది జరగలేదనీ, వివిధ నమూనాలు తయారు చేస్తున్నట్టు చెప్పారు. కొత్త చిహ్నం, తెలంగాణ తల్లి విగ్రహాలకు సంబంధించి అపోహలు, తప్పుడు ప్రచారాలకు తావు లేకుండా అసెంబ్లీలో చర్చించి నిర్ణయం తీసుకుంటామన్నారు. ఈ సమావేశంలో శాసనమండలి ఛైర్మెన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్, మంత్రులు ఉత్తమ్ కుమార్రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్రెడ్డి, దామోదర రాజనర్సింహ, పొంగులేటి శ్రీవాసరెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు, జూపల్లి కృష్ణారావు, సీతక్క, కొండా సురేఖతో పాటు మాజీ మంత్రిజానా రెడ్డి ప్రొఫెసర్ కోదండరాం తదితరులు తమ అభిప్రాయాలను వ్యక్తం చేశారు.

### సమావేశంలో పలు సూచనలు

ముఖ్యమంత్రితో జరిగిన సమావేశంలో ఓ మాజీ మంత్రితో పాటు సీపీఐ, సీపీఐ(ఎం) నేతలు పలు సూచనలు చేసినట్టు తెలిసింది. దశాబ్ది ఉత్సవాలు జరుగుతున్న నేపథ్యంలో అత్యంత కీలకమైన విభజన హామీలపై చర్చ జరగాలని పలువురు సూచించినట్టు సమాచారం. గత పదేండ్లుగా ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై విస్తృతంగా చర్చ జరగాలనే అభిప్రాయం సమావేశంలో వ్యక్తమైంది.. తెలంగాణ అనే పదం తెలంగాణ సాయుధ పోరాటం నుంచే బహు ప్రాచుర్యం పొందిన నేపథ్యంలో రాష్ట్ర గీతంలో ఆ పోరాట యోధుల ప్రస్తావన ఉండాలంటూ పలువురు సూచించారు. గేయంలో తామెలాంటి మార్పులు చేయలేదనీ, గేయ రచయిత సూచనల మేరకే జరిగిందని వారికి సీఎం ఈ సందర్భంగా వివరించినట్టు సమాచారం.

### ఘనంగా నిర్వహించడాన్ని ఆహ్వానిస్తున్నాం: కోదండరామ్

తెలంగాణ దశాబ్ది ఉత్సవాలను రాష్ట్ర ప్రభుత్వం ఘనంగా జరపాలన్న నిర్ణయాన్ని తాము ఆహ్వానిస్తున్నట్టు తెలంగాణ జనసమితి అధ్యక్షులు ప్రొఫెసర్ కోదండరామ్ తెలిపారు. సీఎంతో సమావేశం అనంతరం అయన మీడియాతో మాట్లాడుతూ ఉత్సవాల్లో ఉద్యమకారులకు తొలిసారి భాగస్వామ్యం కల్పించడం గొప్ప విషయమన్నారు. చిహ్నంపై గత ప్రభుత్వం ఒక చర్చ సమావేశం పెట్టి ఉంటే బాగుండేదని అభిప్రాయ పడ్డారు. ప్రజల జీవనం చిహ్నంలో ప్రతిబింబించాలని సూచించారు. తెలంగాణ సాయుధ పోరాటానికి సంబంధించిన అంశాలు కూడా ఉండాలనే అభిప్రాయం వచ్చినట్టు తెలిపారు.

### దశాబ్ది ఉత్సవాలకు రండికేసీఆర్కు సీఎం రేవంత్ లేఖ

తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దశాబ్ది వేడుకలకు రావాలని ఆహ్వానిస్తూ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్కు సీఎం రేవంత్ రెడ్డి గురువారం లేఖ రాశారు. ఆహ్వానాన్ని స్వయంగా కేసీఆర్కు అందించాలంటూ ప్రభుత్వ సలహాదారు ప్రొటోకాల్ ఇన్చార్జి హర్కర వేణుగోపాల్, ప్రొటోకాల్ డైరెక్టర్ అరవింద్ సింగ్లకు ఆయన సూచించారు.

# పైసేమే పరమార్థం..

(మొదటి పేజీ తరువాయి)..









కమిషనర్, టౌన్ ప్లానింగ్ అధికారులు సంతకం పెట్టి జారీ చేసిన ప్రొసీడింగ్

బహుళ అంతస్తులలో అగ్ని ప్రమాదం ఏర్పడితే తీసుకునే చర్యలపై ఫైర్ సేఫ్టీ అధికారుల నుండి ధ్రువీకరణపత్రం పొంది ఉన్నారా, అంతేకాక ఒక అపార్ట్మెంట్ మరొక అపార్ట్మెంట్ కు మధ్య అగ్ని ప్రమాదం ఏర్పడినప్పుడు ఫైర్ సర్వీస్ వాళ్ళ వాహనాలు తిరిగే విధంగా ఆర్జీదారులు స్థలాన్ని వదిలారా లేదా? ప్రధాన రోడ్డు నుండి సెట్ బ్యాక్ స్థలాన్ని వదిలి వదిలి బహుళ అంతస్తుల అపార్ట్మెంట్ నిర్మాణం జరుగుతుందా, హెచ్ఎండిఏ నిబంధనల మేరకు ఫ్లోర్, ఫ్లోర్కు అక్యూ పెన్సీ సర్టిఫికెట్లను టౌన్ ప్లానింగ్ అధికారుల తనిఖీ చేసి జారీ చేసారా? అన్న విషయాలను క్షుణ్ణంగా మున్సిపల్ కమిషనర్, టౌన్ ప్లానింగ్ అధికారులు ప్రొసీడింగ్స్ జారీ చేసే ముందు క్షుణంగా పరిశీలించాల్సింటుంది. చేపట్టే నిర్మాణాలలో హెచ్ఎండిఏ అధికారులు సూచించిన సర్వే నెంబర్లలోనే బహుళ అంతస్తుల అపార్ట్మెంట్స్ నిర్మాణం జరుగుతుందా, జరుగుతున్నట్లయితే నిర్మాణాలపై ప్రజలకు తెలియపరిచే విధంగా పబ్లిక్ నోటీసులను గోడలపై అతికించారా? సర్వే నెంబర్లు, బిల్డింగ్స్ స్ట్రక్చర్ను సూచిస్తూ నిర్మాణాలు జరిగే రోడ్డుపై ఉన్న గోడలపై అతికించినట్లయితే ప్రజల నుండి ఏమైనా ఫిర్యాదులు మున్సిపల్ కమిషనర్కు అందాయా? అందితే కమిషనర్, టౌన్ ప్లానింగ్ అధికారుల పరిశీలనలో దరఖాదారుల యొక్క డాక్యుమెంట్లు, హెచ్ఎండిఏ టెన్ టై టివ్ పర్మిషన్కు అనుగుణంగా మున్సిపల్ యాక్ట్ 1955 సెక్షన్ 450 కనుగుణంగా ఏమైనా చర్యలు చేపట్టారా లేదా అన్నది మిలియన్ డాలర్ల ప్రశ్నగా మిగిలిపోతుంది. ఒకవేళ సంబంధిత అధికారులు ఇచ్చిన నివేదికల ప్రకారం ఆర్జీ దారులు వారి దరఖాస్తులలో పేర్కొన్న సర్వే నెంబర్లు గాక ఇతర సర్వే నెంబర్లలో బహుళ అంతస్తుల అపార్ట్మెంట్ నిర్మాణం చేపడితే జీవో ఎంఎస్ నెంబర్ 168 మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ ప్రకారం భువనగిరి మున్సిపల్ కమిషనర్ నోటీసులు ఆర్జీదారులకు ఇచ్చినారా.. ఇస్తే ఆర్జీదారులు ఏమైనా సమాధానం ఇచ్చిఉంటే హెచ్ఎండిఏ సూచనల మేరకు జారీ చేసిన ప్రొసీడింగ్స్ లను రద్దు చేస్తూ ఉత్తర్వులు ఏమైనా జారీ చేశారా? చేసినట్లయితే కమిషనర్, టౌన్ ప్లానింగ్ అధికారులు అక్రమ నిర్మాణాలపై ఏమైనా చర్యలు చేపట్టి హెచ్ఎండిఏ అధికారులకు తెలిపారనే విషయం మరో మిలియన్ డాలర్ల ప్రశ్నగా మిగులుతుంది. అంతేగాక మున్సిపల్ కమిషనర్ పి.నాగిరెడ్డి జారీ చేసిన ప్రొసిడింగ్ నెంబర్. జి 1/1398/2023 తేది.17/05/2023 కు అనుబంధంగా సూచించిన 8 పేజీల జనరల్ కండిషన్స్, కంప్లయన్స్లను ఆర్జిదారుడు పాటించాడా లేదా అన్న విషయాన్ని ఏ ఒక్క రోజు మున్సిపల్ అధికారులు వారి జోలికి పోయిన దాఖలా లేవని ప్రజల ఆరోపిస్తున్నారు. ఎందుకంటే సదరు ఆర్జీదారులకు అప్పటి బిఆర్ఎస్ ప్రభుత్వంలో మున్సిపల్ ప్రజా ప్రతినిధితో సంబంధాలు ఉండటంతోనే అధికారులు కండ్లు ఉన్న కబోదులుగా వ్యవరించినట్లు ప్రజల ఆరోపిస్తున్నారు. ఇది ఇలా ఉండగా డాక్యుమెంట్ నెంబర్. 12428/2018 తేది 12 డిసెంబర్ 2018 ద్వారా కొనుగోలు చేసిన 421 గజాల భూమి సంబంధించిన 4 లింకు డాక్యుమెంట్ల లో భూమి ఎక్కడున్న విషాయాన్ని విచారణ అధికారులు పరిశీలించలేదన్న వాదన వినిపిస్తుంది? అదేవిధంగా డాక్యుమెంట్ నెంబర్ 12550/2018 తేది 12 అక్టోబర్ 2018 న కనుకుల పద్మజా రెడ్డి, కనుకుల జగన్మోహన్ రెడ్డిల నుండి చిన్న సంతోష్, ఐదుగురు కలిసి భారత్ టాకీస్ కలిగి ఉన్న మున్సిపల్ డోర్ నెంబర్.3-02-105 భూమి రెవెన్యూ రికార్డుల ప్రకారము 963 వక్ఫ్ భూమి గా పేర్కొనబడినది. ఈ సర్వే నెంబర్లు కలిగి ఉన్న భూమి భువనగిరి ఏరియా ఆసుపత్రి వెనుక భాగంలో ఉన్నది. సర్వే నెంబర్ 119,119ఏఏ భాగాయత్ గ్రామ పరిధిలోని తరి భూమి భువనగిరి శివారులోని తీనేమ్ చెరువు ప్రక్కన ఉన్నట్లు రెవెన్యూ సర్వే నక్షాలు తెలుపుతున్నాయి. అయితే మున్సిపల్ అధికారులు కన్స్ట్రక్షన్ పర్మిషన్ ప్రొసీడింగ్లు జారీ చేసే ముందు ఫిజికల్ సర్వే నిర్వహించారు అన్న విషయాలపై పట్టిన ప్రజలు పలు రకాలుగా చర్చించుకుంటున్నారు. అయితే భారత్ టాకీస్ ను గతంలో కణుకుల కే.జనార్దన్ రెడ్డి అని వ్యక్తి నిర్వహిస్తున్న సందర్భంగా వక్ఫ్ బోర్డు ఏవిక్షన్ నోటీసులు జారీ చేస్తే అప్పట్లో కే.జనార్దన్ రెడ్డి లీజు అగ్రిమెంట్ చేసుకొని సినిమా థియేటర్ ను నిర్వహించినట్లు ప్రజలు తెలుపుతున్నారు. తదనంతరం థియేటర్ను అమ్మకానికి పెట్టినట్లు స్థానిక ప్రజలు తెలుపుతున్నారు. అయితే సదరు వ్యక్తులు ఆర్అండ్బి అధికారుల నుండి థియేటర్ డిస్మాండ్లింగ్ సర్టిఫికెట్ తీసుకున్న తర్వాత కనుకల జనార్దన్ రెడ్డి కుటుంబం రిజిస్ట్రేషన్ చేశారా అన్న విషయాలను మున్సిపల్ అధికారులు క్షుణ్ణంగా పరిశీలించారనే విషయాన్ని మున్సిపల్ అధికారులు కన్స్ట్రక్షన్ పరిమిషన్ ఉత్తర్వులు జారీ చేసే ముందు విచారించారా లేక రాజకీయ పలుకుబడితో అనుమతులు ఇచ్చినట్లు తెలుస్తుంది. ఇదిలా ఉండగా భువనగిరి భాగాయత్ గ్రామ ధరణిని పరిశీలించగా ఆర్జీదార్లకు విక్రయించిన వారెవరి పేర్లు నమోదై ఉన్నాయని ధరణి ఎంట్రీలో స్పష్టం చేస్తున్నాయి. కనీస ఈ విషయాలను కూడా మున్సిపల్ కమిషనర్, టౌన్ ప్లానింగ్ అధికారిని కృష్ణవేణి పరిశీలించక పోవడం గమనారం. ఈ విషయంపై ప్రశ్నించిన వారికి అస్తమానం హెచ్ఎండిఏ అనుమ తులతో నిర్మాణం పనులు జరుగుతున్నాయని దాటవేయడం తప్ప తమ విధులను ఏనాడైనా నిర్వహించి రికార్డులను పరిశీలించి నట్లు కనిపిస్తాం



అనుమతులు ఇచ్చి బదిలీపై వెళ్లిన మున్సిపల్ కమిషనర్ నాగిరెడ్డి



భువనగిరి మున్సిపల్ టౌన్ ప్లానింగ్ అధికారిని జె. కృష్ణవేణి






లేదని ప్రజలు పలు రకాలుగా చర్చించుకుం టున్నారు. మున్సిపల్ చట్టాలు జీవోలు సర్కులర్ల ప్రకారం వీరు తీసుకోవాల్సిన, తీసుకున్న చర్యలను ఏనాడు ప్రజలకు తెల్పకపోవడంతో ఎంత భారీ మొత్తంలో వారికి చేరిందో అన్న విషయాలను ప్రజలు చర్చించుకుంటున్నారు.

గతంలో భారత్ టాకీస్ కలిగి ఉన్న సర్వే నెంబర్ 963 పై 1988 చోటు చేసుకున్న వివాదాలను అప్పటి ఉమ్మడి నల్గొండ జిల్లా జాయింట్ కలెక్టర్ కేఎస్ జవహర్ రెడ్డి ఐఏఎస్, జారీ చేసిన ప్రొసీడింగ్ ఆర్డర్ నెంబర్ ఎఫ్/1614/1987 తేదీ 20/03/1988 ప్రకారం ఈ నెంబర్ లో కలిగి ఉన్న భూమి ఫీర్ల ఇనామ్ లకు సంబంధించిన భూమి గా ధ్రువీకరిస్తూ ఉత్తర్వులు జారీ చేసిన విషయం తెలిసిందే. 2017 సంవత్సరంలో తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన ప్యూరిఫికేషన్ ఆఫ్ రెవెన్యూ రికార్డుల తదనంతరం రూపొందించిన ధరణి లో నేటి వరకు కొనుగోలు దారులు, అంతకన్నా ముందు అర్జిదాలకు విక్రయించిన వారి పేర్లు, మొత్తం భూమి వివరాలు ఎక్కడ కనిపించడం లేదు. ఆర్జి దారులు/కొనుగోలు దారులు ఏదైనా భూమి కొనుగోలు చేసే ముందర రెవెన్యూ రికార్డులను పరిశీలించడమే గాక కొనుగోలు చేసిన సర్వే నెంబర్లు రెవెన్యూ, హెచ్ఎండిఏ రూపొందించిన సర్వే మ్యాప్ లలో కొనుగోలు చేస్తున్న సర్వే నెంబర్లు ఎక్కడ ఉన్నాయని విషయాన్ని, పరిశీలించుకొన్న అనంతరమే కొనుగోలు చేయాల్సి ఉంటుందఎన్న విషయం అర్జీదాలకు తెల్వకపోవడం విశేషం.

ఇదిలా ఉండగా ప్రస్తుత భువనగిరి భాగాయత్ గ్రామ సర్వేనెంబర్119, 119ఏఏ లకు సంబంధించిన ధరణి రికార్డులను పరిశీలించగా పాశం దేవేందర్, దామెర జయమ్మ ల పేర్ల మీద 8 గుంటల భూమి ఉన్నట్లు ధరణి స్పష్టం చేస్తుంది. ప్రస్తుత అర్జిదారులు చేపట్టుతున్న బహుళ అంతస్తుల అపార్మెంట్ల సర్వే నెంబర్ లను హెచ్ఎండిఏ మ్యాప్ ప్రకారము పరిశీలించగా 963 కు సంభందించిన ఎకరం 18 గుంటల వక్ఫ్ ల్యాండ్ లో నిర్మాణాలు చేపట్టుతున్నట్లు రెవెన్యూ రికార్డులు హెచ్ఎండిఏ సర్వే మ్యాప్లు స్పష్టం చేస్తున్నాయి. ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు ఆర్జిదారులు చేపట్టుతున్నా బహుళ అంతస్తులు అపార్మెంట్లు బదిలీపై వెళ్లిన కమిషనర్ బి.నాగిరెడ్డి, ప్రస్తుతం గత తొమ్మిది

### బహుళ అంతస్తుల అపార్డుమెంట్ నిర్మాణాలు సర్వేనెంబర్119,119ఏఏలో నా 963 వక్ఫ్ ల్యాండ్ లోనా అన్న విషయంపై విచారణ జరిపి చర్యలు చేపడతా

**భువనగిరి మున్సిపల్ కమిషనర్ రామానుజన్ రెడ్డి**



పైసా పైసా పోగుచేసి కూడబెట్టిన సొమ్ముతో ఒక అపార్డుమెంట్ కొనుక్కోవాలని ఆశతో కొనుకున్న వారు కొనుకునేందుకు ముందుకు వస్తున్న వారు, బ్యాంకులలో రుణాలు తీసుకొని అపార్డు మెంట్ లలో ఉన్న ఫ్లాట్ లను కొనుక్కోవాలనుకున్నవారు భవిష్యత్తులో నష్టపోకుండా, సమగ్ర విచారణ జరిపి చర్యలు చేపడతానని భువనగిరి మున్సిపల్ కమిషనర్ రామానుజన్ రెడ్డి తెలిపారు. తమ అధికారులు గతంలో ఇచ్చిన అనుమతుపై సమగ్ర విచారణ జరిపి చర్యలు చేపడతామని రామానుజన్ రెడ్డి టైమ్స్ ఆఫ్ వార్తతో స్పష్టం చేశారు. హెచ్ఎండిఏ అధికారుల టెన్ టేటివ్ టెక్నికల్ పర్మిషన్ ఆధారంగా, గత మున్సిపల్ కమిషనర్ జారీ చేసిన సర్వే నెంబర్లపైనే బహుళ అంతస్తుల భవన నిర్మాణా లు జరుగుతున్నాయా లేక 963 లోని వక్ఫ్ భూమిలో నిర్మాణాలు జరుగుతున్నాయా, వారు తమ కార్యాలయంలో సమర్పించిన రెవిన్యూ రికార్డు, కొనుగోలు చేసినవారు, వారికి విక్రయించిన వారి పేర్లు ధరణిలో నమోదయి ఉన్నాయా లేవా, అన్న విషయాల ను తాము క్షుణంగా పరిశీలించి మున్సిపల్ చట్ట ప్రకారము చర్యలు చేపడతామని కమిషనర్ స్పష్టం చేశారు.

సంవత్సరాలుగా భువనగిరి మున్సిపల్ లో వివిధ హోదాలో టౌన్ ప్లానింగ్ అధికారిగా పనిచేస్తున్న కృష్ణ వేణి హయంలో జరిగిన అక్రమ నిర్మాణాలపై సమగ్ర విచారణ జరిపి చర్యలు చేపట్టాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు.

### మున్సిపల్ కమిషనర్ సమగ్ర విచారణ చేపట్టాలి

**22వ వార్డ్ కౌన్సిలర్ వెంకటేష్**



22వ వార్డ్ కౌన్సిలర్ వెంకటేష్ వెంకటేష్ మాట్లాడుతూ మున్సిపల్ కమిషనర్ సమగ్ర విచారణ జరిపి చట్టాన్ని ఉల్లంఘించి అనుమతి పొందిన సర్వే నెంబర్లలో నిర్మాణాలు జరుగుతున్నాయా లేక వక్ఫ్ ల్యాండ్లో నిర్మాణాలు జరుగుతున్నాయా, అన్న విషయంపై తాము కౌన్సిల్లో సమగ్రంగా చర్చించి కమిషనర్తో చర్యలు చేపట్టమని కోరనున్నామన్నారు. అవకతవకలు జరిగితే సంబంధిత అధికారు లపై చర్యలు తప్పవని హెచ్చరించారు. అదే విధంగా ఈ అపార్డుమెంట్లో కొనుగోలు చేస్తున్న కొనుగోలు దారులు నష్టపోకుండా కమిషనర్ సత్వరమే చర్యలు చేపట్టాలని కోరారు.

## విత్తన విక్రయాలపై నజర్

టైమ్స్ ఆఫ్ వార్త – హైదరాబాద్ :

రాష్ట్రలో ఖరీఫ్ పంటల సాగుకు సంబంధించి అవసరమైన విత్తనాల పంపిణీ ఏర్పాట్లపై గురువారం నాడు అధికారులతో వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సమీక్ష నిర్వహించారు. రాష్ట్రస్థాయి అధికారులతో ప్రత్తి విత్తనాల సరఫరా , లభ్యతపై సమీక్షించారు. ఈ సందర్భముగా జిల్లాల వారీగా నేటికి 68,16,967 వివిధ కంపెనీల ప్రత్తివిత్తన ప్యాకెట్లు అందుబాటులో ఉన్నాయని అధికారులు మంత్రికి తెలుపగా, మి గతా ప్యాకెట్లు కూడా జూన్ 5 కల్లా జిల్లాలకు చేరేవిధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. అదేవిధంగా ఇప్పటికే అన్ని జిల్లాలలో అవసరమేరకు ప్రత్తి, జీలుగ విత్తనాలు పంపిణీ చేసినందున, జిల్లా కలెక్టర్లు అవి రైతులకు సక్రమంగా చేరేవిధంగా అన్ని చర్యలు చేపట్టాలని, అదేవిధంగా ఎక్కడైనా రైతులు ఎక్కువ సంఖ్యలో వచ్చినట్లైతే, కౌంటరులు ఎక్కువ ఏర్పాటు చేయాల్సిందిగా ఆదేశించారు. ఇకనుంచి జిల్లా కలెక్టర్లు, సంబంధిత అధికారులు ప్రతినిత్యం పర్యటిస్తూ ప్రతివిత్తనాల విక్రయకేంద్రాలను, జిలుగ, జనుము సరఫరా చేసే కేంద్రాలకు పర్యటిస్తూ, రైతులకు ఎక్కడా ఎటువంటి ఇబ్బంది రాకుండా చర్యలు చేపట్టాల్సిందిగా ఆదేశాలు ఇచ్చారు. విత్తన కంపెనీ ప్రతినిధులను అందరినీ పిలిపించి వారితో మంత్రి కంపెనీ వారిగా సమీక్షించారు. రాష్ట్రంలో గతవారంలో కురిసిన వర్షాలకు రైతులు దుక్కులు చేసుకొని, సిద్ధంగా ఉన్నారని, అందుకని విత్తన కంపెనీలు అందరూ వారిచ్చిన ప్రణాళిక ప్రకారం మిగతా ప్రత్తి విత్తన ప్యాకేట్లను కూడా జూన్ 5 కల్లా జిల్లాలకు చేరవేర్చాల్సిందిగా ఆదేశించారు అదేవిధంగా కొన్ని జిల్లాలలో, ముఖ్యంగా ఆదిలాబాద్ జిల్లాలో ఒక కంపెనీయొక్క ఒక రకమైన విత్తనాలనే రైతులందరూ కోరుతున్నారని, యూనివర్సిటి పరిశోధనల ప్రకారం మార్కెట్లో లభ్యమవుతున్న ప్రతి విత్తన హైబ్రిడ్ల దిగుబడి ఒక్కటేనని, ఈ విషయాన్ని రైతులందరికి తీసుకెళ్ళాల్సిన ఆవశ్యకత అందరిదని తెలియచేశారు. ప్రతిరోజు జిల్లావారి, కంపెనీవారిగా ప్రత్తివిత్తన ప్యాకెట్ల పంపిణీ మరియు కొనుగోలు వివరాలు తెప్పించుకోవడం జరుగుతుందని, రాష్ట్రంలో అన్ని జిల్లాలలో ప్రత్తి మరియు పచ్చిరొట్ట విత్తనాలు అవసరం మేరకు ఉన్నాయని కావునా రైతులెవరూ తొందరపడకుండా వారి వారి అవసరం మేరకు విత్తనాలను ప్రభుత్వ ఆమోదిత దుకాణాల నుండి కొనగలరని, ప్రతి కొనుగోలుకు సంబంధించి బిల్లులను తీసుకొని భద్రపరుచుకోవాలని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు రైతులకు విజ్ఞప్తి చేశారు.

**PRINTED, PUBLISHED & OWNED BY** G.JANARDHAN REDDY, H.NO, 16-11-511/B/7,OPP : STREET KRISHINANDA MATAM, DILSUKHNAGAR, HYDERABAD-36. PRINTED AT y.v. reddy, binding works, h.no.5-20, shivani hotel line, gurga nagar, Hyderabad-36, Telangana.Editor G.JANARDHAN REDDY, RNI NO. **APTEL/2007/22828** CELL: 9948189066